1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం | మార్చి 03, 2024 | www.navatelangana.com

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**



ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని వర్ధమానిగూడెం గుంటిమడుగు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం మాజీ సర్పంచులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఏవీరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వి.వేమన్ రెడ్డి, మాజీ సర్పంచులు మధునాయక్, పంది రుద్రమ్మ శ్రీను, శంకర్, అందుగుల ముత్యాలు, మంగ్యానాయక్, తులసీరామ్, బోయిని శేఖర్, కోట్ల జగదీష్ పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

పెండింగ్‌లో ఉన్న బోధనారుసుములు వెంటనే విడుదల చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసి వినతిపత్రం సమర్పించినట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ అలసత్వం కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఉద్యోగ రిక్రూట్మెంట్ సమయంలో చదువులకు వెళ్లేటప్పుడు విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను చూపించాల్సి ఉంటుందన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ అప్పుడు ఒరిజినల్ ధ్రువపత్రాలు చూపించకపోతేఉద్యోగానికి దూరం అవుతారన్నారు. ఇటు ప్రభుత్వం,అటు కళాశాలల తీరుతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న బోధనారుసుములన్నింటిని విడుదల చేసి ఆదుకోవాలని కోరారు.




పంటలను పరిశీలించడానికి...

## కరువు బృందాలను ఏర్పాటు చేయాలి

- సాగర్ ఎడమ కాలువ, ఏఎంఆర్‌పీ కింద ఉన్న చెరువులను నింపాలి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశంలో జూలకంటి

**నవతెలంగాణ - నల్లగొండటౌన్**

తెలంగాణ రాష్ట్రంలో ఎండిపోయిన పంటలను పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కరువు బృందాలను నియమించి పరిశీలించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అధ్యక్షత న నల్లగొండలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్షణం నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఏఎంఆర్‌పీ కింద వేసిన పంటలను కాపాడడానికి కృష్ణాజలాలతో చెరువులు నింపడం ద్వారా పశువులకు నీటి వసతి ఉంటుందని చెప్పారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని నల్లగొండ జిల్లాలో తాగునీటి కోసం గుర్తించిన చెరువులన్నింటిని నింపేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. వానాకాలం వరి పంటలలో యాసంగిలో 30 శాతం కూడా వరి పంట వేయలేకపోయారు. వేసిన వరి పంట కూడా ఎండిపోయిందని, ముఖ్యంగా చాలా ప్రాంతాల్లో పండ్ల తోటలు ఎండిపోతున్నాయని రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పంటలను కాపాడుకోవడం కోసం గ్రామాలలో పదుల సంఖ్యలో బోర్లు వేస్తున్న పడటంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కరువు బృందాలను ఏర్పాటు చేసి పరిశీలించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఏఎంఆర్‌పీ కింద ఉన్న చెరువులను నింపాలని కోరారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలతోపాటు తక్షణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా రైతులు రబీ లో రైతుబంధు కోసం వేచి చూస్తున్నారని, రెండు లక్షల రుణమాఫీ కోసం కూడా ఎప్పుడు చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ధరణిలో పేర్కొన్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు తెల్ల రేషన్ కార్డును ఉంచేటే వర్తింప చేస్తారని ప్రభుత్వం ప్రకటిస్తుంది కానీ లేని వారికి ఎప్పటిలోగా ఇస్తారో చెప్పాలని అన్నారు. అర్హులైన లబ్దిదారులందరికి రేషన్ కార్డు తో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వేసవి దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మంచినీటి సమస్య పంట నష్టం కరువు తదితర సమస్యలను దృష్టిలో ఉంచుకొని పరిష్కరించాలని అన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు , డబ్బీకార్ మల్లేశం, బండా శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సిహెచ్ లక్ష్మీనారాయణ, సయ్యద్ హాశం తదితరులు పాల్గొన్నారు.

# నేడు పల్స్ పోలియో

- నిండు జీవితానికి రెండు చుక్కలు
- జిల్లాలో 1,61,925 మంది పిల్లల గుర్తింపు
- జిల్లా వ్యాప్తంగా 981 కేంద్రాలు



**నవతెలంగాణ-నల్లగొండటౌన్**

చిన్నారులు పోలియో మహమ్మారి బారినపడకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమానికి అధికారులు సిద్ధం చేశారు. ఇందుకోసం జిల్లాలో ఇప్పటికే 0-5ఏండ్ల లోపు చిన్నారులు 1,61,925 మంది ఉన్నట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గుర్తించింది. వారందరికీ స్ పోలియో చుక్కలు వేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేసింది. మొత్తం 34 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. ఒక అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్, 5 అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో మొత్తం 981 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. రూరల్ ఏరియాలో 886, అర్బన్ సెంటర్లో 145, మొబైల్ టీంలు 39, ట్రాన్సిస్ట్ పాయింట్లు 39 ఏర్పాటు చేశారు. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ స్టాఫ్, అంగన్ వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు శిక్షణ పూర్తి చేసింది. వ్యాక్సిన్లు కూడా కేంద్రానికి తెప్పించి సిద్ధంగా ఉంచింది.

**4,280 మంది సిబ్బంది**

పోలియో చుక్కలను వేయడానికి అవసరమైన 4,280 మంది సిబ్బందిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నియమించింది. అందులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 579, అంగన్వాడీ సిబ్బంది 2,093, ఆశా లు 1,469 మంది, ఇతర వాలంటీర్లు 139 మందిని నియమించింది. ఉదయం 7గంటల నుంచి రాత్రి 7గంటల వరకు పోలియో చుక్కలు వేయనున్నారు.

**రెండు రోజులు ఇంటింటికి**

పోలింగ్ కేంద్రాల్లో పోలియో చుక్కలను వేయించు కోని వారిని గుర్తించి 4, 5 తేదీల్లో ఇంటింటికి తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలను వేయనున్నారు.

**పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు**

జిల్లాలో నిర్వహించే పల్స్ పోలియోను పర్యవేక్షించ డానికి కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు, ఇతర ప్రోగ్రాం అధికారులు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్థాయి అధికారు లు పర్యవేక్షించనున్నారు. అదే విధంగా బూత్‌లను పర్యవేక్షించడానికి 107 మంది సూపర్వైజర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నియమించింది.

**పోలియో చుక్కలు వేయించాలి**



**డాక్టర్ అనిమళ్ల కొండల్రావు, డీఎంహెచ్‌ఓ**

జిల్లాలో నిర్వహించే పోలియో చుక్కల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. 0-5 సంవత్సరాలలోపు చిన్నారు లందరికీ తల్లిదండ్రులు కేంద్రాలను తీసుకుని పోయి విధిగా చుక్కలు వేయించాలి. జిల్లాలోని రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ఇటుక బట్టీలు, ఇతర సంచార జాతులు నివాసం ఉండే ప్రాంతాలను గుర్తించారు. ఇందుకు అవసరమైన మొబైల్ బృందాలను ఏర్పాటు చేశాం .

**లక్ష్య సాధనకు కృషి చేయాలి**



**కలెక్టర్ హరిచందన దాసరి**

జిల్లాలో పల్స్ పోలియో 100 శాతం విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమిష్టి భావంతో పనిచేయాలి. జిల్లాలో సరిపోయే పల్స్ పోలియో డోసులు సిద్ధంగా ఉంచాం. 0 నుంచి 5 ఏండ్ల పిల్లలందరికీ తప్పనిసరిగా చుక్కల మందు వేయించాలి. ఆయా శాఖల అధికారులు లక్ష్య సాధనకు కృషి చేయాలి.



## జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాజ్యలక్ష్మి

**నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్**

నల్లగొండ జిల్లా రెవెన్యూ అధికారిగా నియమితులైన డి.రాజ్యలక్ష్మి శనివారం బాధ్యతలను స్వీకరించారు. రాజ్యలక్ష్మికి కలెక్టరేట్ ఏ ఓ మోతిలాల్, విభాగాల అధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ దాసరి హరిచందనను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**నవతెలంగాణ-డిండి**

మండలంలో పలు అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ శనివారం శంకుస్థాపన చేశారు. ఉదయం 09:00గంటలకు కందుకూరు గ్రామంలో సీసీరోడ్డు, రహమంతాపూర్‌లో సీసీ రోడ్డు, వావిల్ కోల్ నుంచి బ్రాహ్మణపల్లి వరకు ఎస్‌డీఎఫ్ నిధులతో బీటీ రోడ్డు, బ్రాహ్మణపల్లి గ్రామంలో కాంగ్రెస్ జెండా కార్యక్రమం చేయనున్నారు, సింగరాజుపల్లి గ్రామంలో సీసీరోడ్డు, తవకలాపూర్ గ్రామంలో సీసీరోడ్డు, డిండి (గుండ్లపల్లి) గ్రామంలో సీసీరోడ్డు, గోకారం గ్రామంలో సీసీరోడ్డు, ప్రతాప్ నగర్ గ్రామంలో సీసీ రోడ్డు, గోనబోయినపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్‌రావు, కాంగ్రెస్ నాయకులు డి. వెంకటేశ్వర్‌రావు, నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, భగవంతరావు, యాదగిరిరావు, వీరకారి రామకిరణ్, లక్ష్మీనారాయణ, సీపీఐ నాయకులు తుంబుర్లిరెడ్డి, సోమిరెడ్డి సీనయ్య, ఎండి మైనొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి కారణమైన ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్

**నవతెలంగాణ-నల్లగొండటౌన్**



నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికుల ఆత్మహత్యాయత్నానికి కారణమైన ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారంగా వేతనాలు అమలు చేయాలని అడిగినందుకు ముగ్గురు కార్మికులను తొలగించడాన్ని యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. తక్షణమే వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ వేధింపులు తట్టుకోలేక పై ముగ్గురు కార్మికులు ఆత్మహత్య ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లాపై చేసిన తర్వాత కూడా వేధింపులకు పాల్పడడం చూస్తే కాంట్రాక్టు సంస్థల ఆగడాలు మితిమీరాయని అర్థమవుతుందని పేర్కొన్నారు. అందుకు కారణమైన కాంట్రాక్టు ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పేషంట్ కేర్, శానిటేషన్, స్వీపర్, సెక్యూరిటీగార్డుల సంబంధించి కనీస వేతనం రూ.15600 అమలు చేయాలని పేర్కొన్నారు . కానీ రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టరందరూ రెగ్ గా ఏర్పడి 10,000 లేదా 11,000 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. పీఎఫ్, ఈఎస్ఐలు సరిగా చెల్లించడం లేదని తెలిపారు. కార్మిక కనీస వేతనం చెల్లించే వాటిని కట్ చేసి ఇవ్వ చేస్తున్నారని ఇది చాలా అన్యాయమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నెల తరబడి వేతనాలు చెల్లించడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆసుపత్రిలో కాంట్రాక్టు ఏజెన్సీల వ్యవస్థల పున సమీక్ష చేసి బిల్లింగ్ విధానం రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కనీస వేతనం కార్మికులకు అందరికీ రూ.26,000 నిర్ణయించాలన్నారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రి కి ప్రజావాణిలో విజ్ఞప్తి చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకొని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## మహిళా రక్షణలో షీటీమ్స్ బృందాలు

- అడుగడుగునా నిఘా కండ్లతో షీ టీం బృందాల పర్యవేక్షణ
- జిల్లా పరిధిలో ఫిబ్రవరి నెలలో మొత్తం 17 ఫిర్యాదులకు పరిష్కారం
- ఎస్పీ చందనా దీప్తి



**నవతెలంగాణ-నల్లగొండటౌన్**

నల్లగొండ షీటీమ్ పోలీస్ బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో పాటు బస్టాండ్, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతున్నాయని ఎస్పీ చందనా దీప్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ షీ టీమ్స్ బృందాలు రక్షణ కల్పించే విషయంలోనే కాక మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ పద్ధతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా ఫిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. జిల్లా పరిధిలో పాఠశాలలు, కళాశాల విద్యార్థినులకు, మహిళ ఉద్యోగులకు మరియు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలునిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి నెలలో మొత్తం 17 ఫిర్యాదులు పరిష్కారం చేశామని తెలిపారు. జిల్లాలో వైట్ మారేజీలు, గర్భస్థ శిశువులను అబార్షన్ ,ఆడపిల్లలను అమ్ముకోవడం, లింగ నిర్ధారణ ,బాలికలు, మహిళలపై లైంగికంగా వేధింపులు వంటి సంఘటనల సమాచారం వెంటనే జిల్లా ఎస్పీ, 8712670200, షీ టీమ్ నల్లగొండ, 8712670235 , షీ టీమ్ మిర్యాలగూడ 8096004465 నెంబర్లకు అందించాలని పేర్కొన్నారు.

**సామాజిక మధ్యమాల పట్ల జాగ్రత్త...**

సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, ఇన్స్టాగ్రాం లాంటి వాటిలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాటి ద్వారా పరిచయం పెంచుకోవడం, ఫోటోలు తీసుకొని మోసం చేస్తున్న కేసులు, వాట్సప్ ఫోటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటినే ఆ అమ్మాయికి పంపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని తెలిపారు.అందువల్ల మహిళలు, యువతులు, అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని, సామాజిక మాధ్యమాలలో ఫోటోలు షేర్ చేసేటప్పుడు ఆలోచించి పోస్టు చేయాలని అన్నారు. సామాజిక మధ్యమాలలో తెలియని ఫోన్ కాల్స్ వస్తే వాటికి స్పందించవద్దు అని పేర్కొన్నారు.

## లింగ వివక్ష లేని సమసమాజం స్థాపిద్దాం

**నవతెలంగాణ-పెద్దవూర**

లింగవివక్షలేని సమసమాజం స్థాపిద్దామని అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు చలకుర్తి అంగన్వాడీ సూపర్వైజర్ గోసియాబేగం పిలుపునిచ్చారు.గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం చలకుర్తి, పొట్టివానితండా, పడమటి పులిగూడెం అంగన్వాడీ కేంద్రాలలో లింగ వివక్షపై తల్లులకు, గర్భిణులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నారాయణమ్మ,యాదమ్మ, మంగమ్మ ఆయా పద్మ, ఆశావర్కర్లు, అంగన్వాడీ గ్రామస్తులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలు మరువలేనివి

- అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



నల్లగొండ కలెక్టరేట్

**నవతెలంగాణ - నల్లగొండ కలెక్టరేట్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసన సభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని శనివారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన శ్రీపాదరావు జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీపాదరావు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర శాసన సభ స్పీకర్ స్థానాన్ని నిర్వహించిన గొప్ప వ్యక్తి శ్రీపాద రావు అని కొనియాడారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్, డిపిఆర్ఓ, వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**నార్కట్‌పల్లి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ శ్రీపాదరావు జయంతి ఉత్సవాలను శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి , ఎంపీడీఓ కె. ఉమేశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరిగౌడ్, ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, కార్యాలయ పర్యవేక్షకులు కె.ప్రదీప్‌కుమార్, ఎంపీఓ బి.సుధాకర్, టైపిస్టు బి.విజయ, సీనియర్ అసిస్టెంట్ ఇక్బాల్ ఆరా, జూనియర్ అసిస్టెంట్ విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1991-95 సంవత్సర కాలంలో శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనడంతో శనివారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన 87వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సయ్యద్ యకూబ్, ఎంపీ ఓ రవికుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మిర్యాలగూడ :** శ్రీపాద జయంతి సందర్భంగా మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం



నల్లగొండ కలెక్టరేట్

అధ్యక్షులు నూకల సరళ హనుమంత్ రెడ్డి అధ్యక్షతన జయంతి నిర్వహించారు.ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ ఉపాధ్యక్షులు అమరావతి సైదులు, ఎంపీటీసీలు ఇజ్రాయిల్,అరుణ, వి.రత్నకుమారి, సుజాత, వెంకటరమణ, వెంకమ్మ, పద్మ, ఉకుమర్తి గణేశ్, కలమ్మ, దర్శ, వెంకటేశ్వర్లు, ఇస్లావత్ సుజాత, టి.సైదులు, కోఆప్షన్‌సభ్యులు భాషామియా, ఎంపీడీఓ యం.శేషగిరిశర్మ, సిహెచ్.ఆదినారాయణ, కార్యాలయ సూపరింటెండెంట్ కరుణాకర్‌రావు, ఎంఇఓ ఎం.బాలాజీనాయక్,పీఆర్ఏఈ సిహెచ్.భరద్వాజ్, మండల అన్నీ శాఖల అధికారులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది రాకుండా చూడాలి

- సమస్యలను నా దృష్టికి తీసుకురండి
- భగీరథ నీళ్లు వస్తున్నాయా ..అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే
- మండల పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్

**నవతెలంగాణ-మిర్యాలగూడ**




వేసవి కాలంలో గ్రామాలలో తాగునీటి ఇబ్బంది రాకుండా చూడాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) అధికారులను గ్రామ కార్యదర్శులను ఆదేశించారు.శనివారం మిర్యాలగూడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలంలో ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య రాకుండా చూడాలిసిన బాధ్యత ఆర్ఢబ్ల్యూఎస్,ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులపైనే ఉంటుందన్నారు.ప్రతి గ్రామంలో తాగునీటి , డ్రైనేజీ సమస్యలపై ప్రజలు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ కార్యదర్శులు మండల వారీగా వాట్సాప్ గ్రూపులు చేసి ఏ సమస్య ఉన్న ముందుగా తెలియజేస్తే వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యదర్శులు సమస్య ఉన్నట్లయితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.ఎంపీడీవోలు ప్రతిరోజు రెండు గంటలు ఉదయం 8 గంటల నుండి పది గంటల వరకు మానిటరింగ్ చేయాలని, గ్రామాలవారీగా ఏదైనా సమస్య ఉంటే తనకు తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామ కార్యదర్శులు ప్రతిరోజు గ్రామంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండాలన్నారు. అందరూ సమన్వయంతో పని చేయాలని మూడు నెలలపాటు గ్రామ అభివృద్ధి కోసం, తాగునీటి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. మిషన్ భగీరథ నీళ్ల సరఫరాపై ఏఈలు వెంకటరెడ్డి, జయంతిరెడ్డిలను ప్రశ్నించగా గ్రామాలలో సరఫరా జరుగుతుందని పేర్కొనడంతో ఆ విషయంపై ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయితీలలో ఏ గ్రామంలో కూడా భగీరథ నీళ్లు ప్రజలకు అందడం లేదన్నారు.గ్రామ కార్యదర్శులతో నీరందుతున్నట్లు సంతకాలు తీసుకోవడం తగదన్నారు. నీళ్లు అందుతున్నట్లు సంతకాలు పెట్టడం వల్ల ఏఈలు ఉన్నత అధికారులకు అందజేసి గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య ఉన్నత అధికారుల దృష్టికి రాకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనుంచైనా గ్రామాలలో తాగునీటి విషయంలో ఖచ్చితంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు మౌనిక, ఉమాలు ప్రతిరోజు గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మానిటరింగ్ చేయాలని, సూచించారు. ఏ సమస్య వచ్చినా ఉన్నత అధికారుల దృష్టికి, తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శేషగిరి శర్మ, తహసీల్దార్ హరిబాబు, వైస్‌ఎంపీపీ సైదులు, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్, ఆదవిదేవులపల్లి ఇన్‌ఛార్జి ఎంపీడీఓ కర్ణాకర్‌రావు, మండల విద్యాశాఖ అధికారి బాలాజీనాయక్ పంచాయతీరాజ్ చిట్యాల ఆదినారాయణ, మిర్యాలగూడ అడవిదేవులపల్లి మండల గ్రామ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాత దూదిళ్ళ శ్రీపాదరావు

**నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్**

స్ఫూర్తి ప్రదాత మాజీస్పీకర్ దూదిళ్ల శ్రీపాదరావు అని కలెక్టర్ వెంకట్రావు అన్నారు.శనివారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి కలెక్టర్ ట్రైనీ ఎస్పీ రాజేష్‌మీనాతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీపాదరావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారన్నారు.తన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా




సర్పంచ్ నుండి స్పీకర్ స్థాయి వరకు ఎదిగారన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ వీవీ అప్పారావు, డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్‌రాజు,డీటీడీఓ శంకర్, డీఈవో అశోక్, జీఎం ఇండస్ట్రీస్ సీతారాం, డీఎస్ఓ మోహన్‌బాబు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దున్నాశ్యామ్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనాథలకు అన్నదానం

**నవతెలంగాణ-తిరుమలగిరి**

తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం క్లబ్ సభ్యులు పోతుగంటి శ్రీధర్ తండ్రి పోతుగంటి పోశెట్టి జ్ఞాపకార్థం ,తీపిరిశెట్టి లక్ష్మణ్ వారి సతీమణి నాగరాణి వారి కుమార్తెల పుట్టినరోజు సందర్భంగా జనగాం జిల్లా దేవరుప్పల మండలం సీతారాంపురం గ్రామం ప్రేమసందనం అనాథవృద్ధాప్య ఆశ్రమంలోని వృద్ధులకు అన్నం, అరటిపండ్లు, స్వీట్స్, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, దేవలపల్లి గణేష్, శ్రీధర్, కృష్ణమాచారి, ఆర్‌పీ కాలీయా తదితరులు పాల్గొన్నారు.




## నూతన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**నవతెలంగాణ-అర్వపల్లి**

మండలకేంద్రంలో రూ.10 లక్షల వ్యయంతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద మంజూరైన పనులను నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ మన్నెరేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మెన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిగ నజీరు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రాంబాబు, మండల నాయకులు బైరబోయినమహారాజ్,మామిడి శ్రీను,కుమారి, పండు, మామిడియోగానందం తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలి

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

ప్రజా పాలన సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు అన్నారు. కలెక్టర్ వెంకట్రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బాణాల శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి దొడ్డి నరేష్, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి రవి, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

**నాగారం :** ప్రజలందరూ ప్రజా పాలన సేవ కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శోభారాణి అన్నారు. మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజాపాలన సేవాకేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.

**అర్వపల్లి :** మండల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఇన్‌చార్జి ఎంపీడీవో సందీప్‌కుమార్ ప్రారంభించారు.ఆయన వెంట ఎంపీడీవో, సిబ్బంది నవీన్ కుమార్, సంతోష ఉన్నారు.

**తిరుమలగిరి :** ప్రజా పాలన సేవా కేంద్రం నెంబర్ వన్ కౌంటర్ మున్సిపాలిటీ ఆఫీసులో, నెంబర్ టూ కౌంటర్ మాలిపురం వార్డ్ కార్యాలయంలో కౌంటర్స్ ఏర్పాటు చేశారు.పాత దరఖాస్తులు కొత్త దరఖాస్తులు తప్పు ఒప్పుల క్రమబద్ధీకరణ చేయుటకు ఈ సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటుసభ్యులు పాల్గొన్నారు.

**మోతె :** ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించడానికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హరిసింగ్‌నాయక్ శనివారం ప్రజా పాలన సహాయ కేంద్రం ఏర్పాటు చేశారు.ఈ హెల్ప్ డెస్క్ ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు తెలిపారు.గతంలో ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోని లబ్దిదారులు ఇప్పుడు చేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటాచారి, లబ్దిదారులు పాల్గొన్నారు



## ఆర్థికసాయం అందజేత

**నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్**

మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన రణపంగు భిక్షం అకాల మరణం చెందడంతో శనివారం చామకూరి మధు వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబానికి అండగా నిలుస్తూ దహనఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందజేశారు.

## దాసరి వీరయ్య ఆశయ సాధన కోసం పోరాడుదాం

**నవతెలంగాణ-ఆత్మకూరుఎస్**

సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు దాసరి వీరయ్య సంతాప సభను సామా నర్సిరెడ్డి అధ్యక్షతన ముక్కుడుదేవులపల్లి గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.వీరయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్,ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, టీచర్ బోల్లెద్దు వెంకన్న, సీపీఐఎంఎల్ నాయకులు బాలస్వామి, సిపియూఎస్ఐ నాయకులు వెంకట యాదవ్, చామకూరి నరసయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు,నాయకులు దేసోజు మధు,పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ,పోరెండ్ల దశరథ పాల్గొన్నారు.



### హమాలీ కార్మికులకు సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని

# దశల వారీగా పోరాటాలు

- మార్చి18,19వ తేదీల్లో జిల్లావ్యాప్తంగా పోరాటజాతా
- మార్చి 20వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముట్టడి
- ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

**నవతెలంగాణ-సూర్యాపేట**

దేశ వ్యాప్తంగా ఎగుమతి దిగుమతి చేస్తున్న ఆల్ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కాటయ్య అధ్యక్షతన జరిగిన ఆల్‌హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎగుమతి ,దిగుమతి చేస్తున్న అన్ని రంగాల హమాలీ కార్మికుల వల్ల ప్రభుత్వానికి వ్యాపార సంస్థలకు రూ.కోట్లలో లాభాలు వస్తున్నాయని తెలిపారు. కాగా ఎగుమతి దిగుమతి ఒక్క రోజూ చేయకుంటే ఈ వ్యవస్థ ఎక్కడికక్కడ స్తంభించి పోతుందన్నారు.జీవన విధానమే అతలాకుతలం అవుతుందని పేర్కొన్నారు.సంక్షేమబోర్డు ఏర్పాటు కోసం ఎండ్ల తరబడి అనేక పోరాటాలు చేసినా అధికారంలో ఉన్న పాలకులు సమస్యను పెడచెవిన పెడుతున్నారని విమర్శించారు.జిల్లాలో వలస హమాలీ కార్మికులను కలుపుకుంటే సుమారు 50వేల మంది హమాలి కార్మికులుగా పనిచేస్తున్నారని తెలిపారు. కానీ వీరికి పనిగ్యారెంటీ లేదని, సవంత్సరంలో వంద రోజులు కూడా పని దొరకని పరిస్థితి ఉందన్నారు.దేశవ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్ హమాలీ, బజార్‌ముఠా, సివిల్ సప్లై,సీడబ్యూసీ హమాలీ,ఎఫ్‌సీఐ హమాలీ, రైస్‌మిల్ హమాలీ, షాప్ హమాలీ,బెవరీస్ హమాలీ, బస్సు, రైల్వే, ఐకేపీ హమాలీ,పత్తి హమాలీ, గ్రానైట్ హమాలీ, కూరగాయ మార్కెట్ హమాలీలు వివిధ రకాలుగా పని చేస్తున్నారని వివరించారు.హమాలీ పని చేయడం వల్ల ప్రభుత్వానికి కోట్లల్లో సెస్ రూపంలో




ఆదాయం వస్తుందని చెప్పారు.వ్యాపారస్తులకు కూడా సెస్‌రూపం అధిక సంఖ్యలో ఆదాయం వస్తుందన్నారు.భవన నిర్మాణరంగ కార్మికులు పోరాడి సంక్షేమ బోర్డు ను సాధించుకున్నారని కానీ హమాలీలకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలన్న బాధ్యతను మోడీ ప్రభుత్వం విస్మరించిందని ధ్వజమెత్తారు. అంతేగాకుండా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే లేబర్‌కోడ్ లను కోట్లాది మంది కార్మికుల కడుపు కొట్టి ఉన్న 29 చట్టాలను కుదించారని వాపోయారు.మార్చి 18, 19వ తేదీల్లో హమాలీలకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలనీ పోరాట జాతఊరూరా తిరిగి మార్చి 20వ తేదీన కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటుందన్నారు.ఆనంతరం భారీ ధర్నాతో పాటు కలెక్టర్‌కు హమాలీ కార్మికుల సంతకాలతో కూడిన వినతిపత్రం హమాలీ కార్మికుల పక్షాన ఇస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు యాకలక్ష్మీ, సీఐటీయూ నాయకులు ఎల్లయ్య,సివిల్ సప్లై హమాలీ కార్మికుల అధ్యక్షుడు అమ్మయ్య,వ్యవసాయ మార్కెట్ హమాలీకార్మికుల సంఘం అధ్యక్షుడు లింగానాయక్, సూపర్ కొట్లు హమాలీ సంఘం అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, శ్రీనివాస్, పల్లేటి రాజు, నాగరాజు, బీహార్ హమాలీ కార్మికుల సంఘము నాయకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మునగాలలో రత్నమాల సంతాపసభ

**నవతెలంగాణ-మునగాల**

మండలకేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు లకుమారపు రత్నమాల సంతాపసభ ఆదివారం స్థానిక వాసవీ భవన్‌లో నిర్వహించనున్నారు.గత నెల 24న దైవ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉండగానే ఆమె హఠాన్మరణం చెందారు.దీంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రత్నమాల కుటుంబానికి నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీతో ప్రత్యేక అనుబంధం వుంది.ఆమె మామగారైన లకుమారపు రామయ్య జమిందారీ వ్యతిరేక పోరాటంలో నూ, బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారు. మునగాల పరిగణా చుట్టూ నిజాంసంస్థానం ఉన్నందున నిజాంనవాబులకు జరిగిన వీరోచిత పోరాటంలో మునగాల పరగణా ప్రజలు చివరి వరకు భాగస్వాములయ్యారు. అందులో లకుమారపు వారి కుటుంబం కూడా కమ్యూనిస్టు పార్టీ పక్షాన నికరంగా నిలబడి పార్టీకి సేవలం దించారు.పేదల హక్కుల కోసం పార్టీ నాయకులతో కలిసి పనిచేశారు.తన సేవలు మంచి తనం గుర్తించిన పార్టీ నాయకత్వం ఆయన్ను గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా బరిలో నిలిపింది. 1960-65మధ్య కాలంలో మునగాల గ్రామసర్పంచ్‌గా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామాభివృద్ధి కోసం పాటు పడుతూనే ప్రజా స మస్యల పరిష్కారం కోసం ఆయన ఎంతగానో కృషి చేశారు.ఎన్ని ఒడిదుడుకులు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురై నప్పటికి పార్టీ పురోభివృద్ధి కోసం పాటు పడ్డారు.నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని జైలుజీవితం గడిపారు. రత్నమాల భర్తలకు మారపు వరప్రసాద్ కూడా తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని పార్టీలో కొనసాగుతున్నారు.ఆయన అమ్మా నాన్న ఫౌండేషన్ స్థాపించి అనేక ప్రజాహి త కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం తో పాటు ఇంకా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలమన్ననలు పొందుతున్నారు.మృతురాలు భర్త ఎల్‌వీకి చేదోడు వాదోడు వుంటూ అన్ని కార్యక్రమాల్లో సహాయసహకారాలు అందించేవారు. ముఖ్యంగా ఉత్తమ ఇల్లాలుగా వుంటూ కుటుంబ అభివృద్ధికి పాటుప డ్డారు.ఆమెది సేవా దృక్పధం కలిగిన మనస్తత్వం.పేదలను ఆదరించి సహాయం అందించేవారు.ఆమెలేని లోటు కుటుంబ సభ్యులకు తీరనిలోటనే చెప్పవచ్చు.రత్నమాలకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.



## తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నవతెలంగాణ-సూర్యాపేట**

పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ వెంకట్రావు ఆకస్మికంగా సందర్శించారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన వివిధ ఫైళ్లను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వాటి వివరాలను ఈ సందర్భంగా ఆయన తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.మొత్తం 322 పెండింగ్ ఫైల్స్ ఉన్నాయని తహసీల్దార్ కలెక్టర్‌కు వివరించారు. ధరణి దరఖాస్తులన్ని మార్చి 6 వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా పరిష్కరించబడిన ధరణి దరఖాస్తుల వివరాలు రైతుకు మెసేజ్ వెళ ుందన్నారు.క్షేత్ర పరిశీలనలో తహసీల్దార్లు,అధికారులు అడిగిన ధ్రువపత్రాలను రైతులు చూపించాలని కోరారు.



## బిక్కేరు వాగులో బ్రిడ్జి నిర్మాణం కోసం పరిశీలన

**నవతెలంగాణ-తిరుమలగిరి**

తిరుమలగిరి మండలం తాటిపాముల నుండి వస్తకొండూరు గ్రామానికి బిడ్జి నిర్మాణం తాటిపాముల గ్రామానికి చెందిన రైతులకు యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తకొండూరు గ్రామ శివారులో వ్యవసాయం చేయు భూములు సుమారు 100 ఎకరాలకు పైగా సాగు భూములు ఉన్నాయి. ర్షాకాలంలో రైతులు పొలాల దగ్గరికి వెళ్లాలంటే బిక్కేరు వాగు నిండి ప్రవహించడం వల్ల రైతులు చుట్టూ 20 మైళ్ళు తిరిగి వెళ్లే పరిస్థితి నెలకొంటుంది. కావున ఈ సమస్యను గమనించి ఎమ్మెల్యే మందుల సామేల్, నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్‌రెడ్డి సహకారంతో అధికారులకు ఆదేశించారు.ఈ మేరకు శనివారం గుండాల మండలం వస్తాకొండూరు గ్రామానికి వెళ్లడానికి బిక్కేరు వాగులో చెక్ డాం, దానిపై బిడ్జి నిర్మాణం కోసం ఐబీ అధికారులు శనివారం బిక్కేరువాగును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ విజయ్‌కుమార్, డీఈ సత్యనారాయణ, ఏఈ అమర్ పాల్గొన్నారు.



## పల్స్ పోలియోను విజయవంతం చేయండి

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

నేటి నుండి ఈ నెల 5వ తేదీ వరకు కొనసాగనున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని మండల వైద్యాధికారి స్రవంతి కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పల్స్ పోలియో గురించి శనివారం మండల విద్యాధికారి రవి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.అవగాహన కల్పించారు.మండల వ్యాప్తంగా 27 కేంద్రాల ద్వారా 2671 మంది చిన్నారులకు నేడు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓలు చంద్రశేఖర్, శ్రీనివాస్, సూపర్వైజర్లు అనంతలక్ష్మి శ్రీలక్ష్మి, వీరమ్మ, వెంకటరమణ పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని చీదెళ్ల గ్రామంలో ఎంఎల్‌హెచ్పీ మడిపడిగ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు హెచ్‌హెం రాజశేఖర్‌తో ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు సరిత, నీలావతి, నాగమణి, రాణి, పాల్గొన్నారు.

**చిలుకూరు:** పల్స్‌పోలియోను విజయవంతం చేయాలని ఎంపీడీఓ గిరిబాబు అన్నారు. మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఐదేండ్లలోపు పిల్లలకు పోలియోచుక్కలను తప్పనిసరిగా వేయించాలన్నారు.

## విశ్వకర్మ పథకంపై అవగాహనా సదస్సు

**నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్**

విశ్వకర్మ పథకం సోమవారం ఉదయం 10:30 గంటలకు స్థానిక ఆర్‌ఆర్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో, కొత్త కలెక్టర్ ఆఫీస్ రోడ్‌లో ' ప్రధాన మంత్రి విశ్వకర్మ"అనే కేంద్ర ప్రభుత్వం యొక్క కొత్త పథకంపై అవగాహనా సదస్సు నిర్వహించనున్నట్టు కలెక్టర్ ఎస్ వెంకట్రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.విశ్వకర్మకులస్తులైన చేతి వృత్తులు, కులవృత్తులు చేసుకునే వారు, కులసంఘాలు ఈ సదస్సుకు ఎక్కువమంది హాజరు కావాలని సూచించారు.

## సంతాప సభను జయప్రదం చేయండి

**నవతెలంగాణ-మునగాల**

మండల కేంద్రానికి చెందిన సీపీఐఎం సానుభూతిపరురాలు లకుమారపు రత్నమాల సంతాప సభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరంవెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మునగాల వాసవీ భవన్‌లో కుటుంబ సభ్యులు సంతాప సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, సానుభూతిపరులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలోను మున్సిపాలిటీలలో పనిచేస్తున్న పారిశుధ్యకార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు.ఈ సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా చిలుకభిక్షంను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పరుశరాములు, ఇన్చార్జి బచ్చలకూరి నాగరాజు,పి.రామకృష్ణ, మచ్చ సందీప్, గుండెపంగు కృష్ణయ్య, ముక్కంటి సైదులు, ఆరోన్ పాల్గొన్నారు.

## దరఖాస్తులు ఆహ్వానం

- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

**నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్**

2024-25 విద్యా సంవత్సరంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ (రామంతపూర్, బేగంపేట) యందు 1వ తరగతి (డేస్‌కాలర్) ప్రవేశం కోసం గిరిజన లంబాడీ, ఎరుకల విద్యార్థిని,విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన గిరిజన విద్యార్థిని,విద్యార్థులు ఈనెల 4 నుండి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం సూర్యాపేటలో ఉచితంగా దరఖాస్తులు పొంది చివరి తేదీ 11 సాయంత్రం 5 గంటలలోగా వివరాలు నమోదు చేసి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

## 'ప్రమాదకరంగా ప్రయాణిస్తే కఠినచర్యలు'

**నవతెలంగాణ-పాలకవీడు**

పరిమితికి మించి కూలీలను ఆటోలలో ఎక్కిస్తే డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై లక్ష్మీనర్సయ్య తెలిపారు.శనివారం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి ప్రమాదకరంగా ప్రయాణించే ఆటోకూలీలను ఆపి ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు,కూలీలకు అవగాహన కల్పించారు.ప్రయాణికులు వివిధపనుల నిమిత్తం ప్రయాణించేటప్పుడు ప్రమాదకరరీతిలో ఆటోలల,ట్రాక్టర్‌లలో కానీ పరిమితికి మించి ప్రయాణించి ప్రమాదాల బారిన పడొద్దని హెచ్చరించారు. అట్టి వాహనాలపై కేసులు నమోదు చేస్తామన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఏ ఇంట్లో ఆడపిల్ల పెళ్లి జరిగినా రూ.10వేల ఆర్థిక సాయం చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం గ్రామానికి చెందిన రణపంగ యేసు కుమార్తె వివాహ సందర్భంగా రూ.10వేలను గ్రామ పెద్దల సమక్షంలో కుటుంబసభ్యులకు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఆడపిల్లలకు పెద్దన్నలా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేయడం పట్ల కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ గ్రామంలో ఎవరు మరణించినా వారి కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూకురిగాంధీ, మామిడి చంద్రం, రణపంగ శ్రీను, సురభి నాగరాజు, మేడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ఐఎన్టీయూసీలో అంగన్వాడీ టీచర్లు చేరిక

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ సూచన మేరకు పలువురు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ శనివారం ఐఎన్ టి ఎస్‌లో చేరారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు ఐఎన్టీయూసీల చేరడం శుభపరిణామమన్నారు.వారి సమస్యలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ యూనియన్ నాయకులు విలాసకవి, నిర్మల, వసుంధ, సుమతి, పాపమ్మ, వి.రమణ. బి.చంద్రకళ,ఎం.పద్మ, బుజ్జి, కవిత,కస్తూరి జయలక్ష్మీ, ఉమా, తదితరులు పాల్గొన్నారు.



## సీఎల్బీలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు

**నవతెలంగాణ-కోదాడరూరల్**

చుక్కా లక్ష్మీబాయ్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్ర ర్యాంకులు పట్టణంలోని జయపాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జయ ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య సతీమణి చుక్కా లక్ష్మీబాయ్ జ్ఞాపకార్థంగా పట్టణంలో నిర్వహించిన చుక్కా లక్ష్మీబాయ్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లోని జయ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అన్ని తరగతులలో 3,5,9 ర్యాంకులతోపాటు 100 లోపు 70 ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, సహకరించిన అధ్యాపకులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**

విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక మారం కేతన్‌రెడ్డి జూనియర్ కళాశాలలో గల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో జరగాలని,విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగా హాజరుకావాలన్నారు. పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూయించాలని,సెల్‌ఫోన్లను అనుమతించొద్దన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా కొండల్‌రెడ్డి

**నవతెలంగాణ-తిరుమలగిరి**

తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన సంకేపల్లి కొండల్‌రెడ్డిని కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి శనివారం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకంతో అధికార ప్రతినిధిగా నియమించినందుకు తన శక్తివంచన లేకుండా పార్టీ కోసం కృషి చేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యార్థులో సృజనాత్మకకు నిదర్శనం సైన్స్ కార్నివల్

- ప్రముఖ వైద్యులు వూర రామ్మూర్తి

**నవతెలంగాణ-సూర్యాపేట**

శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులలో పెంపొందించడానికి సైన్స్ కార్నివల్ ఎంతగానో ఉపయోగపడతాయని ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి అన్నారు. శనివారం స్థానిక హనుమాన్‌నగర్‌లో ఉన్న యస్ఎల్‌యస్ స్కాలర్స్ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ కార్నివల్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. శాస్త్రీయ వైఖరులను అలవర్చుకోవడానికి విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్ సైన్స్ సత్యాలను, శాస్త్రీయ సిద్ధాంతాలను వివరిస్తున్నాయని పేర్కొన్నారు.విద్యార్థులు ఎప్పుడు ప్రశ్నించాలని, ప్రశ్నించడం ద్వారా విజ్ఞానం దిగుణీకృతం అవుతుందని చెప్పారు. మూఢ నమ్మకాలను నిర్మూలించడం కోసం ఇచ్చిన ప్రదర్శన ప్రజలను ఎంతో ఆలోచింప చేస్తుందన్నారు.ఈ సందర్భంగా లేజర్ లైట్ తో విభిన్న ఆకృతులను ప్రదర్శించిన సింధు, జోతసలను ఆయన అభినందించి ఐదువేల రూపాయలు బహుమానంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయ సెక్టోరియల్ ఆఫీసర్స్ రాంబాబు, శ్రవణ్‌కుమార్, డాక్టర్ సాధన్‌కుమార్, సామాజిక కార్యకర్త లింగయ్య యాదవ్, పాఠశాల ప్రిన్సిపల్ చికూరి సాయి కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి



## ఘనంగా డాక్టర్ రాజన్న జన్మదిన వేడుకలు



**నవతెలంగాణ-రాజపేట**

తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్పూర్ మాజీ శాసన సభ్యులు తాటికొండ రాజన్న జన్మదిన వేడుకలను శనివారం రాజన్న యువసేన జిల్లా అధ్యక్షులు, ఇంజా మహేష్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ , ప్రైవేటు హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్.. శ్రీకాంత్, సిస్టర్, మానస, రేణుక, ఇంజరాజు, చేర్యాల నరేష్, ఇంజ ఏసు, ఇంజ సాయి తదితరులు పాల్గొన్నారు.

## 16న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి**

**నవతెలంగాణ-చౌటుప్పల్**

కక్షిదారులు ఈనెల 16న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగ చేసుకోవాలని చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జ్ మహతి వైష్ణవి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరుస సెలవుల నేపథ్యంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించాల్సిన జాతీయ లోక్అదాలత్ ను ఈనెల16 తేదీకి తెలంగాణ స్టేట్ లీగల్ సెల్ అథారిటీ మార్పు చేసినట్లు తెలిపారు. సత్వర కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి అవకాశం అనిపేర్కొన్నారు. రాజీ మార్గం ద్వారానే సమస్యల పరిష్కారం దొరుకుతుందని పేర్కొన్నారు. ఎక్కువ మొత్తంలో కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు, న్యాయవాదులు కృషి చేయాలని కోరారు.

## ఉర్సుకు ముస్తాబైన రాచకొండ దర్గా



**నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం**

మత సామరస్యానికి ప్రతీకగా మూడు రోజులపాటు జరిగే ఉర్సు ఉత్సవాలకు మండలంలోని రాచకొండలోనీ హజరత్ గాలిబ్ షాహిద్ దర్గా ముస్తాబ్ అయింది. ఉత్సవాలు ఈనెల 6 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ఉమ్మడి నల్లగొండ,మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన హిందూ, ముస్లిం ప్రజలు అధిక సంఖ్యలో తరలి వస్తారు. రాత్రి వేళల్లో నిర్వహించే 'కావాలి'గీతా,నృత్యాలు పలువురిని ఆకర్షిస్తాయి.మిఠాయి, తినుబండారాలు,వినోదపు వస్తువుల దుకాణాలు,హోటల్లు, పిల్లల వినోదం కోసం ఏర్పాటుచేసిన పలు ఆట పరికరాలు ఉంటాయి. ఎట్లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తాత్కాలిక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తారు.పక్కనే గల శివలింగం పరిశ్రమ ప్రాంతంలో రాచకొండ పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పర్యాటక ఉత్సవాలు నిర్వహిస్తారు.పలు వినోద కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు చేపడతారు.భక్తుల సౌకర్యార్థం ఇబ్రహీంపట్నం డిపో వారు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తారు.

**ఉత్సవాలు విజయవంతం చేయాలి (ఎండి అక్టర్ అలీ ఉత్సవ కమిటీ అధ్యక్షులు)**

రాచకొండలో అని హజరత్ గాలిబ్షాహీద్ దర్గా వద్ద మూడు రోజులపాటు నిర్వహించే ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలి అందుకు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశాం. ఉర్సు ఉత్సవాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నారాయణపురం, చౌటుప్పల్, కొయ్యలగూడెం తూప్రాంపేట, మాల్, మర్రిగూడెం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మంచాల ఆరుట్ల ప్రాంతాల నుంచి రోడ్డు సౌకర్యం కలదు.భక్తుల సౌకర్యార్థం విద్యుత్తు,నీటి,రవాణా వంటి వసతులు కల్పించాం.

## మహిళల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం

- రాచకొండ సీపీ తరణ్ జోషి



**నవతెలంగాణ-బీబీనగర్**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కృషితో పాటు మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కమిషనర్ సీపీ తరుణ్ జోషి అన్నారు. శనివారం రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమీషనర్ బీబీనగర్ పోలీసు స్టేషన్ సందర్శించారు. సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి ఆయన మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలిగించాలని, ప్రజలతో మమేకమై పని చేయలని , బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రామాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారి ఫిర్యాదుల పట్లా సత్వరమే స్పందించి తగిన విదంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిల్లల చేతిలో హింసను, నిరాదరణ ఎదుర్కొంటు పోలీసు స్టేషన్ కు స్వయంగా రాలేని బాధితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712662111 కి గానీ సంబందిత అధికారులు కు పిర్యాదు చేసిన తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేకూరస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో డీసీపీ రాజేష్ చంద్ర భువనగిరి ఏసీపీ,బీబీనగర్ ఎస్ఐ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

- మినీ ట్యాంక్ బండి ఏర్పాటుకు సిద్ధం
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి**

భూదాన్ పోచంపల్లి అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 10వ వార్డులో మహిళా సంఘం భవనం శంకుస్థాపన, లారీ యజమానుల సంఘం భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం టూరిజం పార్కులో ఏర్పాటు చేసిన హెచ్ఎండిఏ అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యునెస్కో ద్వారా పర్యాట గ్రామంగా ఎంపికైన పోచంపల్లిలో పర్యాటకులను మరింత ఆకర్షించేందుకు పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండిగా మార్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. చెరువును పోచంపల్లి నుండి రేవనపల్లివరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టి మహనీయుల విగ్రహాలతో పాటు రామచంద్రారెడ్డి వినోబావే విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. టూరిజం పార్కు నుండి మున్సిపల్ ఆఫీస్ జూలూరు రోడ్డు వరకు ముక్తాపూర్ చింతబావి నుండి బసవ లింగేశ్వర స్వామి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నుండి రేవనపల్లి చెరువు వరకు రింగ్ రోడ్డు పాటు బతుకమ్మ ఘాటు గార్డెన్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ప్రజలకు 24 గంటల వైద్యం అన్ని వసతులను ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. రానున్న వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని మంచినీటి ఎద్దడి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు . జలాల్పురంగ్రామంలో ఉన్న రామనందా తీర్థ గ్రామీణ యూనివర్సిటీ వృత్తి నైపుణ్య యూనివర్సిటీగా మార్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినిపించానన్నారు. రామనంద తీర్థ గ్రామీణ యూనివర్సిటీ లో ఉన్న చెరువును సంచార పక్షులు కేంద్రంగా అభివృద్ధి చేసినట్లయితే ఈ రెండు ప్రాంతాలు తోపాటు టూరిజం ప్లేసు మినీ ట్యాంక్ బండి రామనంద తీర్థ నైపుణ్య యూనివర్సిటీగా తీర్చిదిద్దినట్లయితే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి వైస్ చైర్మెన్‌లింగస్వామి , తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి ,ఎంపీడీవో భాస్కర్, అన్ని శాఖలసంబంధిత అధికారులు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేశం ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం, కౌన్సిలర్ మోటి రజిత రాజు ,భానుమతి ,విష్ణు ,భారత లవ కుమార్ ,మరి నర్సింహారెడ్డి ,సామ మధుసూదన్ రెడ్డి ,సామ మోహన్ రెడ్డి ,బండారు ప్రకాశ్ రెడ్డి,గుణిగంటి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో కళాశాల వసతి గృహాలను ఏర్పాటు చేయాలి



**నవతెలంగాణ-చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న చౌటుప్పల్ విద్యార్థుల సౌకర్యార్థం మండల కేంద్రాల్లో కళాశాల వసతి గృహాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు కోరారు. శనివారం హైదరాబాదులోని సంక్షేమ భవన్లో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు ఉమాదేవికి ఎస్ఎఫ్ఐ ప్రతినిధి బృందం అధ్యక్ష కార్యదర్శులు ఆర్ ఎల్ మూర్తి, తాళ్ల నాగరాజు, జిల్లా కార్యదర్శి వనం రాజు ఆధ్వర్యంలో కళాశాల వసతి గృహాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జిల్లాలో చౌటుప్పల్ అభివృద్ధి చెందిన మండల కేంద్రంగా ఉన్నదని. చౌటుప్పల్ మండల కేంద్రంలో జూనియర్, డిగ్రీ ,ఫార్మసీ, ఇంజనీరింగ్ విద్యాసంస్థలు ఉన్నాయని వారన్నారు. చదువుకునేందుకు విద్యార్థులు కనీసం 700 మంది వస్తూ వెళ్తూ ఉంటారని అన్నారు.కానీ సరైన బస్సు సౌకర్యం లేక మండల పరిధిలో ఉన్న గ్రామాల్లోని విద్యార్థిని, విద్యార్థులు వేరే ప్రాంతాలకు ప్రయాణించి చదువుకుంటున్న పరిస్థితి ఉన్నదని వారన్నారు. గ్రామాల్లోని విద్యార్థిని, విద్యార్థులు ప్రైవేట్ వాహనాల్లో వచ్చి చదువుకోలేక చదువులను మధ్యలోనే ఆపివేసే ప్రయత్నం కొనసాగుతుందని వారు అన్నారు. అభివృద్ధి చెందిన, విద్యాసంస్థలు ఉన్న మండలంలో కళాశాల హాస్టల్ లేకపోవడంతో విద్యార్థులకు చాలా నష్టంగా ఉన్నదని వారన్నారు. విద్యా కేంద్రమైన చౌటుప్పల్ లో కళాశాల వసతి గృహాన్ని ఏర్పాటు చేస్తే పేదవిద్యార్థులు చదువుకునేందుకు సౌకర్యార్థకంగా ఉంటుందని వారన్నారు.ఎస్ఎఫ్ఐ బృందం ఇచ్చిన వినతి పత్రం కు స్పందించిన అదనపు సంచాలకులు ఉమాదేవి జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి వసతి గృహాలను ఏర్పాటు చేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

పరిధిలోని రాయగిరిలో గల సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమానికి వుక్రవారంమాజీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా 50 మంది అనాథ వృద్ధులకు నూతన వస్త్రాలు, నిత్యా అవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమం లోని గోశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ సహృదయ అనాథ ఆశ్రమ నిర్వాహకులు యాకూబీ చోటు చేస్తున్న సేవలు అభినందనీయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాఘవాపురం పాఠశాలలో స్వపరిపాలన

**నవతెలంగాణ-ఆలేరుటౌను**

ఆలేరు మండలం రాఘవాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యారులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా శనివారం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కందుల సోను, కొమ్ము అశ్విని, గౌడ రిత్విక్, మేకల మహేష్, మల్లారి మనోజ్, బక్క లవకుమార్ వివిధ పాత్రలు పోషించి అలరించారు. తదనంతరం బహుమతి ప్రదానం, స్వీట్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రదానో పాధ్యాయులు పరెడ్డి సుచరిత, ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, గంగ భాస్కర్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌ను నందనవనంగా తీర్చిదిద్దుతాం :మున్సిపల్ చైర్మెన్



**నవతెలంగాణ-చౌటుప్పల్**

చౌటుప్పల్‌ను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నందనవనంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సురివి నరసింహ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణ వ్యాప్తంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని ఎంపీగా ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, నాయకులు పబ్బు రాజు గౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, పందుల రాజేష్ గౌడ్, ఉబ్బు వెంకటయ్య, కేతరాజు అచ్చయ్య, మొగుదాల రమేష్ గౌడు, అంతటి బాలరాజ్ గౌడ్, బాలగోని వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పే స్లిప్‌లు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

ఉపాధి హామీ కూలీలకు పేస్లిప్‌లు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశాన్ని పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరము ఉపాధి హామీ పనికి నిధులు కోత విధిస్తూ కొత్త కొత్త జీవోలను విడుదల చేస్తూ చట్టాన్ని నీరుగార్చుతున్నారన్నారు. వారం వారం చేసిన పని డబ్బులు చెల్లించాలని ఉన్నా మూడు, నాలుగు నెలలు గడుస్తున్నా డబ్బులు చెల్లించకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పని ప్రదేశంలో దగ్గర తాగడానికి మంచినీళ్ల, నీడ కోసం టెంటు, మెడికల్ కిట్లు, చంటి పిల్లలను ఎత్తుకోవడానికి కూడా పని మనుషులు వంటి సౌకర్యాలను కల్పించడంలేదన్నారు. సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని, రోజుకూలీ 600 రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కళ్లెం లక్ష్మినర్సయ్య, ఉపాధి హామీ కార్మికులు పసునాది లావణ్య,



గంటపాక గౌతమి, పసునాది మనమ్మ , గాదె మానస, గెంటపాక రాములమ్మ, రాగుల మల్లేష్, కానుగు పరమేష్ , పసనాది లక్ష్మి, గణేష్, వట్టి ఐలయ్య, సునీత పాల్గొన్నారు.

## దొంగే దొంగ అన్నట్లుంది బీఆర్ఎస్ నాయకుల తీరు

**నవతెలంగాణ -రామన్నపేట**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ పిల్లర్లు కృంగిపోతే చింతించకుండా వాటికి అతక చెబుతూ తగుదునమ్మా అంటూ పార్టీ పరివారాన్ని అంతా వేసుకొని మేడిగడ్డ సందర్శనానికి వెళ్లడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందని ఆ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజిని బిఆర్ఎస్ నాయకులు సందర్శించడం సిగ్గుచేటని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల సాగు నీటి పథకం తప్పుల తడక అని కేంద్ర ప్రభుత్వ జలశక్తిశాఖ వెల్లడించిన పట్టించుకోలేదన్నారు. కేంద్ర జలవనరుల సంఘం (సిడబ్ల్యుసి) అనుమతులు ఇవ్వకుండానే కొన్నింటికి సిడబ్ల్యుసి అనుమతులు ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రులు, ఇతర నాయకులు ఆత్మ విమర్శ చేసుకోకుండా తాము చేసినవన్నీ కరెక్టే అని మాట్లాడడం దారుణం అన్నారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన

**నవతెలంగాణ-రాజాపేట**

జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మహిళలపై బాలికలపై జరిగే లైంగిక దాడుల గురించి, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలో వారికి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ పిల్లలకు షీ టీమ్స్ గురించి, టోల్ ఫ్రీ నెంబర్‌ల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్లు పార్వతి, చంద్రకళ, భారతి, భాగ్యలక్ష్మి, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## 108, 102 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, పైలెట్ల ఉద్యోగ అవకాశాలు

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ 108, 102 అమ్మ ఒడి వాహనాల్లో పనిచేసేందుకు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్, పైలెట్లకు ఉద్యోగ అవకాశాలున్నట్లు జిల్లా మేనేజర్ శివరాం, ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.ఈఎంటీ ఉద్యోగానికి సైన్స్ గ్రూపులో డిగ్రీ (డిప్లొమా ఇన్ ఈఎంటీ, బీఎస్సీ(బైపిసి), పదవ తరగతి పూర్తి చేసి ఏఎన్ఎం, జిఎన్ఎం, పదవ తరగతి పూర్తి చేసి ఎంఎల్‌టి, డిఎంఎల్ టి ల్యాబ్ టెక్నీషియన్ చేసి ఉండి 30 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి ట్రెనింగ్ 45 రోజులు రోజులపాటు శిక్షణ ఉంటుందని ఉంటుందని పేర్కొన్నారు. పని చేయు ప్రదేశం హైదరాబాద్ మూడు నెలలు, అమ్మ ఒడి 102 వాహనాలపై డ్రైవర్ గా పనిచేయుటకు ఎస్ఎస్సి పాసై ఉండి, డ్రైవింగ్ లైసెన్స్ బ్యాడ్జ్ నెంబర్ వచ్చి ఉండాలని యాదాద్రి జిల్లాలో పనిచేయాలని తెలిపారు. ఈ నెల 5వ తేదీ న మంగళవారం భువనగిరి జిల్లా ఆసుపత్రి 108 కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు సంప్రదించాలని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లతో పాటు ఒక సెట్ జిరాక్స్‌తో రావాలని, పూర్తి వివరాలకు వివరాలకు 9154865040 ,9985457070 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## చౌటుప్పల్ పీఏసీఎస్ చైర్మెన్‌గా అంజయ్య గౌడ్



**నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్**

అవినీతికి పాల్పడిన పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డిని పదవి నుండి తొలగించారు. వైస్ చైర్మెన్ అయినా చెన్నగోని అంజయ్య గౌడ్‌కి చైర్మెన్‌గా పూర్తి బాధ్యతలను శనివారం అప్పగించారు. అంజయ్య గౌడ్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్‌వెన్ రెడ్డి రాజు నాయకులు వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ మండల ,మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి,బోయ దేవేందర్,సుర్వి నరసింహ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్,ఉబ్బు వెంకటయ్య,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కొయ్యడ సైదులు,పిల్లలమరి శ్రీనివాస్,చిట్టెంపల్లి శ్రీనివాసరా వు,బొబ్బిళ్ళ మురళి,మొగుదాల రమేష్ గౌడ్,రావుల స్వామి,అంతటి బాలరాజు,సందగళ్ల సతీష్, మాధగొని శేఖర్ గౌడ్,రాచకొండ భార్గవ్,తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువులు అందజేసిన మన ఆపద్బాంధవులు

**నవతెలంగాణ-రామన్నపేట**

మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన నిమ్మనగోటి రాములమ్మ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. అమె భర్త కొన్నాళ్ల నుండి పక్షవాతంతో మంచానికే పరిమితం అయ్యారు.మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ సభ్యులు శనివారం 25 కేజీల బియ్యం, 14 రకాల నిత్యావసరకులను ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, సామాజిక కార్యకర్త వేముల సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నడిగోటి మల్లికా రమేష్, ఆరూరి దామోదర్, బేక్కంటి బిక్షం, కుటుంబ సభ్యులు నిమ్మనగోటి సైదులు మమత, రాములు, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు



**నవతెలంగాణ-చౌటుప్పల్**

మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని క్రీడా మైదానంలో శనివారం భువనగిరి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు . ఈ వేడుకలను కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, క్రీడాకారులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలే చిరంజీవి, ఉష్కాగుల నాగరాజు, వర గంటి భాను ప్రకాష్, రాచకొండ బ్రహ్మచారి, కేతరాజు మహేష్, ఉష్కాగుల సురేష్ గౌడ్, రావుల సురేష్, బత్తుల రాజు, వరకాల శివ పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



**నవతెలంగాణ -రామన్నపేట**

తాటి చెట్టు ఎక్కి మేర పెడుతుండగా ప్రమాదవశాత్తు గీత కార్మికుడు జారీకిందిపడడంతో మృతిచెందిన సంఘటన మండలంలోని సర్నేని గూడెంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళితే ...సర్నేని గూడెం గ్రామానికి చెందిన నీల నరసింహ(62) వృత్తిలో భాగంగా రోజు మాదిరిగానే తాటిచెట్టు మెరపెడుతుండగా జారీ కిందపడ్డాడు. చుట్టుపక్కలు ఉన్న రైతులు గీత కార్మికులు గమనించి హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు .అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.

**నరసింహ కుటుంబానికి 10 లక్షల ఎక్‌గ్రేషియా ఇవ్వాలి**

ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి కింద పడి మృతి చెందిన నీల నరసింహ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాయగిరి కిష్టయ్య, మండల అధ్యక్షులు ఎర్ర రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భావాండ్లపల్లి బాలరాజు, మండల కార్యదర్శి పులి బిక్షం, మండల నాయకులు గంగాదేవి అంజయ్య, ఆకిటి శ్రీనివాస్, తానిషా ఉన్నారు.

## శ్రీ మత్స్యగిరి ఆలయానికి బస్సు రూట్ల పరిశీలన



**నవతెలంగాణ-వలిగొండరూరల్**

మండల పరిధిలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి ఆలయానికి భక్తుల సౌకర్యార్థం జిల్లా కేంద్రాల నుండి బస్సులు నడపడానికి ఆర్ఎంఓ మాధవి ఆధ్వర్యంలో శనివారం బస్సు రూట్‌లను పరిశీలించారు. ఆమె వెంట ఆర్ ఎం(ఎం) శివకుమార్, నల్లగొండ డిపో మేనేజర్ శ్రీదేవి, యాదాద్రి డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, మాట్లాడుతూ వీలైనంత త్వరగా మత్స్యగిరిగుట్టకు బస్సుసౌకర్యం కల్పిస్తామని తెలిపారు. అనంతరం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు స్వామివారి మెమెంటోను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీమాన్ ప్రతాపురం. యాదగిరి స్వామి, సిబ్బంది పాండు, రామనరసింహ తదితరులు పాల్గొన్నారు.

## 193 మంది విద్యార్థులు గైర్హాజరు

**నవతెలంగాణ-భువనగిరి**

ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలో (ఇంగ్లీష్) మొత్తం5810 విద్యార్థులకు గాను5617 మంది విద్యార్థులు శుక్రవారం హాజరు అయ్యారని ,ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి సి.రమణి తెలిపారు. 193 మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయని తెలిపారు.

## పీఏసీఎస్ చైర్మెన్‌కు సన్మానం

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**

చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన చెన్నగోని అంజయ్యగౌడ్ ను నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దేప శ్యాంసుందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు.రాబోయే రోజులలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## టేబుల్స్ అందజేత

**నవతెలంగాణ-వలిగొండరూరల్**

మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి రాములు జ్ఞాపకార్థం కుమారుడు శ్రీనివాస్, వారి తల్లి మాజీ సర్పంచ్ శివరాత్రి ఎల్లమ్మ చేతుల మీదుగా రెండు టేబుల్స్‌ను అరూర్ పల్లె దవాఖానకు శనివారం అందజేశారు. అరూర్ హాస్పిటల్ తరుపున ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు శోభారాణి, సంధ్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా, జైలు తప్పదు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ట్రాఫిక్ సిఐ బి. డానియల్ కుమార్ హెచ్చరించారు.గతవారం రోజులుగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని శనివారం 30 మందిని కోర్టులో హాజరు పరచగా అందులో 8 మందికి జైలు ఇందులో ఐదుగురు వ్యక్తులకు రెండు రోజులు జైలు, మిగిలిన ముగ్గురు వ్యక్తులకు ఒకరోజు జైలు , జరిమానా మరియు మిగిలిన 22 మంది వ్యక్తులకు జరిమానా విధించారని వివరించారు. మొత్తం 30 మందికి గాను రైజ25,500 జరిమాన విధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐతో పాటు, ట్రాఫిక్ ఎస్ఐలు ,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొడిచేటి లక్ష్మయ్యకు నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మండల పురం గ్రామ మాజీ సర్పంచ్ పొడిచేటి లక్ష్మయ్యగౌడ్ దశదినకర్మ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సైదులు, గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండ వెంకటరెడ్డి, నాయకులు అంజయ్య, రమేష్, సాయి, అశోక్, రాములు, చంటి, చింటూ, సందీప్, కరుణాకర్, వెంకన్న, మహేష్, శ్రవణ్, రఘు ఉన్నారు.

## ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్య పై చర్యలు తీసుకోవాలని నిరసన

నవతెలంగాణ-అర్వపల్లి



జర్నలిస్టులను దూషించి వారిపై దాడులకు ప్రేరేపించిన డీఈఈ పిచ్చయ్యపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్వపల్లి జర్నలిస్టుల ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్దమానుకోట శివారులోని పెద్దిన్‌చెర్వు చేపల కాంట్రాక్టర్ చేపలు పట్టేందుకు నీటిని వృథా చేస్తున్నాడని రైతులు ఫిర్యాదు చేయగా చెరువు పరిశీలనకు వచ్చిన ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్య విచారణ పూర్తి కాకుండానే కాంట్రాక్టర్‌కు వత్తాసు పలుకుతున్నాడని ఆరోపించారు. అందుకు గాను జర్నలిస్టులు ప్రశ్నించగా డీఈఈ జర్నలిస్టులను దూషించి దురుసుగా ప్రవర్తించడం హేయమైన చర్య అని అన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జర్నలిస్టులపై దూషించిన అధికారిపై పోలీస్ శాఖ కేసు నమోదు చేయాలని కోరారు.



## వృద్ధాశ్రమ అదనపు గదులు ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన మొదటి అంతస్తులో అదనపు గదులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహించాలన్నారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ పీఎంజేఎఫ్ శివ ప్రసాద్, ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ పి ఎం జె ఎఫ్ డాక్టర్ మోహన్ రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ ఎంజేఎఫ్ బొల్లం కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ నెమరుగమ్ముల రామ్మోహన్ రావు, ఎర్ర శివలింగారెడ్డి, క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, ట్రస్ట్ మాజీ చైర్మన్ బాణాల రామ్ రెడ్డి, కోశాధికారు కందాల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉప కోశాధికారి దేవరశెట్టి పెద్ద శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి గుండ్లపల్లి నారాయణ, వరకాంతం నారాయణరెడ్డి, సలహాదారులు కందాల పాపిరెడ్డి, గుర్రం అంతయ్య పాల్గొన్నారు.

## గ్రామాలభివృద్ధే పభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-అడ్డగూడూర్



గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో రూ: 20 లక్షలతో ప్రాథమిక ఉపకేంద్ర భవనానికి , రూ: 10 లక్షలతో సీసీ రోడ్లకు , అనంతరం గట్టు సింగారం గ్రామంలో రూ: 20 లక్షలతో ప్రాథమిక ఉపకేంద్ర భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీ పథకాలలో నాలుగు గ్యారెంటీ పథకాలు అమలు అయ్యాయని , మిగిలిన రెండు పథకాలు కూడా కచ్చితంగా అమలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, సర్పంచ్ చిప్పలపల్లి బాలు, ఎంపీటీసీ పాశం యాదమ్మ, కొప్పుల నిరంజన్ రెడ్డి, నిమ్మనగోటి జోజి , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పొలబోయిన లింగయ్య యాదవ్, ఇటికాల చిరంజీవి , బొమ్మగాని లక్ష్మయ్య, రాచకొండ రమేష్ , గూడెపు పాండు, పట్టణ అధ్యక్షులు పూలపల్లి సోమిరెడ్డి, కోటమర్తి గ్రామశాఖ అధ్యక్షులు చిత్తలూరి సోమన్న, శ్రీనివాసు, గ్రామ శాఖ కార్యదర్శిలు ,నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు .. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు నేటికీ కొంతమందికి జనవరి నెల వేతనాలు రాలేదని వెంటనే జనవరి, ఫిబ్రవరి వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య కోరారు. శనివారం నల్గొండ ప్రాజెక్టు సీనియర్ అసిస్టెంట్ భాసిథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫ్ట్వేర్ ప్రాబ్లంతో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1200 మందికి జనవరి నెల వేతనం ఇంకా అకౌంట్లో పడలేదని తెలిపారు. వేతనాలు పడని వారి అకౌంట్లు సరిచేసి వెంటనే వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే అంగన్వాడీ కేంద్రాలకు ఒక పూట బడి, వేసవి సెలవులు అమలు చేయాలని కోరారు. ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటున్నందున చిన్న పిల్లలు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉంటుందని గమనించి అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నలగొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి. సరిత సభ్యులు రాజేశ్వరి, పూలమ్మ సంధ్య నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## నాకు న్యాయం చేయండి

• బాధితుడు ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-మిర్యాలగూడ



వైద్య సేవల విషయంలో తనకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని బాధితుడు ప్రవీణ్ కుమార్ వేడుకున్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాకు అనారోగ్యమైనప్పుడు రివర్ ఆసుపత్రిని సంప్రదించానని తెలిపారు. ఆ సమయంలో స్టంట్ లు వేయాలని వైద్యులు సూచించారని, స్టంట్ లు వేసి నా వద్ద 3.40 లక్షల రూపాయలు తీసుకున్నారని కొద్ది రోజులకే తిరిగి అనారోగ్యం కావడంతో వేరే ఆసుపత్రిలో చూపించగా అసలు విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. నేను అసలే నిరుపేదరుడని అప్పులు చేసి మరి డబ్బులు కట్టి వైద్యం చేయించుకున్నానని ప్రతి విషయంలో నాకు అన్యాయం జరిగిందని, న్యాయం చేయాలని అధికారులకు వేడుకున్నట్టు తెలిపారు. నా విషయంలో ఎవరు వెనుక లేరని న్యాయం కోసం మాత్రమే మాట్లాడుతున్నానని తెలిపారు. న్యాయం చేయకపోయినా పరవాలేదని పేదవాళ్లకు మాత్రం సరైన వైద్యం అందించాలని సూచించారు. మంచి మెరుగైన వైద్యం అందించి పేదలను ఆదుకోవాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ బాధితుడు పక్షాన మాట్లాడినందుకు నాపై కేసు పెట్టేందుకు రివర్ ఆసుపత్రి యాజమాన్యం పూనుకుందని తెలిపారు. తను బాధితుడికి మద్దతు తెలిపానని చెప్పారు. ఢిల్లీ నుంచి డివి రావు అనే అడ్వకేట్ ఫోన్ చేసి బెదిరించారని, దానికి మనస్థాపన చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు తెలిపారు. 35 సంవత్సరాలుగా విద్యార్థి ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్నానని ఏనాడు పైసల కోసం పనిచేయలేదని ఆ విషయాన్ని వైద్యులు గుర్తుంచుకోవాలని సూచించారు. అగ్రకులమని అహంకారంతో కింది స్థాయి కులాలను అణగదొక్కాలని రివర్ అస్పత్రి యాజమాన్యం ప్రయత్నిస్తుందని దానికి భయపడేది లేదని చెప్పారు. ఇప్పటివరకు ఆసుపత్రిలో 130 మందికి స్టంట్ వేసినట్టు చెబుతున్నారని వారి జాబితా మొత్తం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మచ్చ ఏడుకొండలు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు తిరుమలగిరి అశోక్ దళిత సంఘాల నాయకులు మొండి కత్తి లింగయ్య మాట్లాడుతూ రివర్ అస్పత్రి అక్రమాలపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు మంచి వైద్యం అందించే ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు వజ్రగిరి అంజయ్య, కాశి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి

నవతెలంగాణ- కేతపల్లి

నేడు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ అర్చన అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలందరికీ పోలియో చుక్కలను తప్పకుండా వేయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ సుందర్ ,ఆరోగ్య పర్యవేక్షకులు జగదీశ్వర్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి ,ఆరోగ్య కార్యకర్త రుక్మ రెడ్డి ఆశాకార్యకర్తలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోక్సో కేసు నమోదు

నవతెలంగాణ - చండూరు

మర్రిగూడెం మండలంలోని దామర భీమనపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు (24) పై ఈనెల 22న చండూరు పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదైనట్టు చండూరు ఎస్సై ఉప్పు సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు .మహిళలు, చిన్నారిపై అగైత్యానికి పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## ఏజెన్సీని రద్దు చేయాలని వినతి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ముగ్గురు అవుట్ సోర్సింగ్ కార్మికులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై విచారణ జరిపి, సాయి ఏజెన్సీ గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఇందూరు సాగర్,జ్వాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న 170 మంది ఔట్ సోర్సింగ్ కార్మికులపై సాయి ఏజెన్సీకి చెందిన కాంట్రాక్టర్ వేధింపుల మూలంగా శుక్రవారం ముగ్గురు కార్మికులు మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారని ఆవేదన చెందారు. జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు 15600 ప్రతినెలా చెల్లించవలసి ఉన్నప్పటికీ ఒక్కో కార్మికుని వేతనం నుండి 3500 కట్ చేశాడని ఆరోపించారు. ఇదేమిటని అడిగిన కార్మికులపై కక్షపూరితంగా వ్యవహరించి వారిపై అదనపు పని భారం మోపుతున్నారన్నారు. ఏజెన్సీ నిర్వాకుడు తన సొంత గ్రామం నార్కట్ పల్లి మండలం మాండ్ర గ్రామంతో పాటు బంధువుల గ్రామాలలో కూడా అనర్హుల దగ్గర నుండి డబ్బులు తీసుకొని సదరం సర్టిఫికెట్లు కూడా ఇప్పిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ రెండు అంశాలపై సమగ్ర విచారణ జరిపించి, కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ, బెదిరింపు చర్యలకు దిగుతున్న సాయి ఏజెన్సీ గుర్తింపును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి నగేష్, బి.వి చారి, రావుల వీరేష్, జానపాటి శంకర్ తదితరులు ఉన్నారు.

## పీజీటీ బయోసైన్స్‌లో 62వ ర్యాంకు సాధించిన మడ్డి రమణ

నవతెలంగాణ-అర్వపల్లి



ప్రభుత్వ కొలువు సాధించాలన్న తపన ఆమెను ముందడుగు వేయించింది. వివాహమైన, ఉద్యోగం సాధించాలని తపన చిన్న పిల్లలతో, కుటుంబ నిర్వహణలో భాగంగా ఉంటూ, నిరంతరం లక్ష్యసాధన దిశగా సాగుతూ, డిగ్రీ, బీఈడీ,ఎంఎస్సీ బోటనీ పూర్తిచేసే, పోటీ పరీక్షలకు పరీక్షలకు ప్రిపేర్ కొనసాగించింది. జిల్లా కు చెందిన, మండలం, పరసాయిపల్లి గ్రామానికి చెందిన, మడ్డి రమణ 2017లో నిర్వహించిన టీ ఆర్ట్ బయో సైన్స్ విభాగంలో 1:2 లో మిస్సయిన, పట్టుదలతో, తప్పులు సరిదిద్దుకుంటూ, భర్త యాదగిరి సహకారం , తల్లిదండ్రుల దీవెనలతో, అత్తమామల ఆశీస్సులతో, గురువుల ప్రోత్సాహంతో, లక్ష్యసాధన దిశగా ఈ పోటీ ప్రపంచంలో వరుస విజయాలతో నిలబడ్డారు. గతేడాది తెలంగాణ ప్రభుత్వంలో నిర్వహించిన తెలంగాణ సెట్, లైఫ్‌సైన్స్ విభాగంలో అర్హత సాధించారు. ప్రభుత్వం నిర్వహించిన కేజీబీవీ పాఠశాలలో కాంట్రాక్టు ప్రాతిపదికన ఎగ్జామ్ నిర్వహించారు. దీనిలో సూర్యాపేట జిల్లా బాటని పీజీ సీఆర్టీలో ప్రస్తుతం, మొదటి ర్యాంకు సాధించారు. ప్రస్తుతం కేజీబీవీ పెన్‌పహాడ్‌లో విధులు నిర్వహిస్తూనే, ఇటీవల విడుదలైన, గురుకుల ఫలితాలలో 2024 పీజీటీ బయోసైన్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో, 62 ర్యాంకు సాధించి, ఉద్యోగానికి ఎంపికయ్యారు. అంతేగాక టీజీటీ బయో సైన్స్ విభాగంలో 1:2 సెలెక్ట్ అయినా కూడా, మానవత దృక్పథంతో, మరో నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వాలనే కోరికతో, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కే వెళ్లలేదుమడ్డి రమణ.పీజీటీ బయోసైన్స్‌లో 62 ర్యాంక్ సాధించడంలో ఉద్యోగానికి ఎంపికవ్వడంలో తన కృషి, పట్టుదలకు తన భర్త అత్తమామల సహాయ సహకారాలు, తన విద్య నేర్పిన గురువుల ఆశీస్సులు, తన తోటి మిత్రుల సలహాలు, సూచనలు పనిచేశాయని చెప్పొచ్చు.

## భూ సమస్యలను పరిష్కరించాలి

• కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-మునగాల



మండలపరిధిలోని వ్యవసాయ భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదాబైనమా మినహా మిగిలిన రైతుల భూ సమస్య లపై స్పందించాలన్నారు. ఈ నెల 9లోపు రైతుల నుంచి అందిన ఫిర్యాదులను ఏరోజుకారోజు సరి చేయాలన్నారు.దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా ప్రతి మండలంలో మూడు టీంలను ఏర్పాటు చేశామని వివరించారు. ప్రజాపాలన నిరంతరప్రక్రియ కొనసాగుతుందన్నారు. మహాలక్ష్మీగృహలక్ష్మీ ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలన్నారు.దరఖాస్తులను సవరణ చేసుకునేందుకు,నూతనంగా దరఖాస్తు నమోదు చేసుకునేందుకు ప్రతి మండలంలో ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో స్పెషల్‌కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సాహిత్యభిరుచి అందించాలి



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

విద్యార్థులు చిన్నప్పటినుండే సాహిత్యాభిరుచిని పెంపొందించుకోవాలని ప్రముఖ రచయిత, బాలసాహితీవేత్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి సూచించారు. శనివారం ాను రాసిన బహుమతి, బంతిపూలు, మొలకలు మొదలగు బాల సాహిత్య కథల పుస్తకాలను ఉచితంగా కంచనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలు పాఠశాల స్థాయినుండే గ్రంథాలయం రీడింగ్ పీరియడ్‌లో కథల పుస్తకాలు చదవడం వల్ల నైతిక విలువలు పెంపొందించుకోవడమే కాకుండా భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గన్నపురెడ్డి వెంకట్ రెడ్డి, పోతరాజు వెంకన్న, ఎండి అసిఫ్ అలీ, యెన్న సత్తిరెడ్డి, ఏర్పుల జానయ్య, విమల, కోమటిరెడ్డి అరుణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### చుక్కా లక్ష్మీభాయ్ సైన్స్ టాలెంట్‌లో
## రాష్ట్ర ర్యాంకులు సాధించిన జయ స్కూల్ విద్యార్థులు




నవతెలంగాణ-సూర్యాపేట

ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య సతీమణి చుక్కా లక్ష్మీబాయమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన చుక్కా లక్ష్మీబాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జయ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అన్ని తరగతులలో 1,2,4,5,6,8,9,10 ర్యాంకులతో పాటు 50 లోపు 102 ర్యాంకులు, 100 లోపు 230 ర్యాంకులు సాధించి విజయభేరీ మోగించారు.5వ తరగతి నుండి స్టేట్ 1వ ర్యాంక్ కె.రిత్విక్‌స్థాయి, 6వ ర్యాంక్ కె. విఘ్నేష్, 8వ ర్యాంక్ జి. సాయిలోకేష్ సాధించారు.6వ తరగతి నుండి స్టేట్ 2వ ర్యాంక్ ను ఎస్.రేవంత్ ,6 వ ర్యాంక్ కె. అభినవ్, 10వ ర్యాంక్ యం. ప్రీతమ్ ఇమాన్యుయేల్ సాధించడం జరిగింది. 7వ తరగతి నుండి స్టేట్ 2వ ర్యాంక్ కె.శ్రీహర్ష , 8వ ర్యాంక్ బి.కార్తికేయ సాధించారు. 8వ తరగతి నుండి స్టేట్ 8వ ర్యాంక్ కె.దేవిప్రియ, 9వ ర్యాంక్ పి. శ్రీశ్వాస, 10వ ర్యాంక్ కె.కార్తికేయ శ్రీవాత్సవ్ సాధించడం జరిగింది. 9వ తరగతి నుండి స్టేట్ 1వ ర్యాంక్ వై.విక్రాంత్, 4వ ర్యాంక్ ఐ.నాగప్రతీక్, 5వ ర్యాంక్ యం. సాత్విక్ సాధించారు.10వ తరగతి నుండి స్టేట్ 1వ ర్యాంక్ జి.శ్రీనిక సాధించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, సహకరించిన అధ్యాపకులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ ,డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి లు అభినందించారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

నవతెలంగాణ-చింతపల్లి



నేటి బాలలే రేపటి పౌరులని సెయింట్‌మేరీ ఇంగ్లీష్‌మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఎండి.జహంగీర్ అన్నారు. శనివారం చింతపల్లి మండలంలోని కురుమేడ్ గేట్ లో ఉన్న సెంట్ మేరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఎస్.భరత్ నందన్‌ను, స్థానిక దేవరకొండ ఎమ్మెల్యేగా డి.మధు, కలెక్టర్గా వి శ్రీజ, డీఈవోగా దీక్షిత, ఎంఈఓగా మోక్షాగ్ని, పాఠశాల ప్రిన్సిపల్ గా శివ, తాసిల్దారుగా మణికంఠ, ఎంపీడీవోగా గౌతమిగా వారి విధులను చక్కగా నిర్వర్తించారు..అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఎండి.జహంగీర్ ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎండి జహంగీర్, కెవి బెన్నీ, నిమ్మియా, కవిత, జ్యోతి మాధురి, కవిత, తదితరులున్నారు.

## శివాలయ పున: నిర్మాణ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలోని సుమారుగా 500 ఏండ్ల నాటి పురాతన ఉమామహేశ్వర శివాలయంను పున: నిర్మాణకోసం గ్రామ పెద్దల సమక్షంలో శనివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. శివాలయ స్థల దాతలు ఏర్పుల పెద్ద నరసింహ, ఏర్పుల చిన్న నరసింహ లను గ్రామస్తులు అభినందించారు. పురోహితులు ఏలేశ్వరం అమ్రేష్ పర్యవేక్షణలో గౌరవ అధ్యక్షులు గా ఉప్పలరవీందర్, అధ్యక్షులు ఏర్పుల నరసింహ, ఉపాధ్యక్షులు మోర రాములు, కార్యదర్శి నీలకంఠంనరేష్, కోశాధికారి నారాయణ మధుసూదన్ గుప్తా, కమిటీ సభ్యులుగా తెలుసూరి సైదులు, ఏర్పుల కృష్ణ, సిలివేరు నరసింహ, ఏర్పులవెంకన్న, జక్కలి వీరమల్లు, కురు సత్తయ్య, మహిళ సత్తయ్య, మర్రి హరీష్ రెడ్డి, సాగర్ల నాగరాజు, గుండెబోయిన నరసింహలను ఎన్నుకున్నారు.

## ప్రజా పాలన సర్వీస్ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన కార్యక్రమం నిరంతరం సజావుగా జరిగేందుకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సర్వీస్ కేంద్రం ప్రారంభించినట్లు ఎంపీడీవో కే.ఉమేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లబ్ధిదారులు ఏమైనా సమస్యలు ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలయ పర్యవేక్షకులు కే. ప్రదీప్ కుమార్‌ను సంప్రదించాలని సూచించారు.

## రెండు ఉద్యోగాలు సాధించిన శ్రీను

నవతెలంగాణ-మిర్యాలగూడ



మండలంలోని అలగడప గ్రామానికి చెందిన గుడ్ల శ్రీను తెలంగాణ గురుకుల రిక్రూట్మెంట్ బోర్డు ఇటీవల ప్రకటించిన గురుకుల టీచర్స్ ఫలితాల్లో జూనియర్ లెక్చరర్, తెలుగు పిజిటి వంటి రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సొంతం చేసుకున్నాడు. ఒకవైపు తెలుగు సాహిత్య విద్యార్థులకు పోటీపరీక్షల కొరకు శిక్షణనిస్తూ తాను గురుకుల పరీక్షలకు హాజరై కష్టపడి తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు, ఎంఫీల్ పూర్తి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ. పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పొందారు. జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొన్న శ్రీను ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో ఒకేసారి రెండు ఉద్యోగాలకు ఎంపికవ్వడం పట్ల వారి కుటుంబ సభ్యులు , మిత్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ - చండూరు

అనారోగ్య కారణంగా బాధ భరించలేక మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య తీసుకున్న సంఘటన మండలంలోని కొండాపురం గ్రామంలో శనివారం జరిగింది. ఎస్సై సురేశ్ తెలిపిన ప్రకారం..కొండాపురం గ్రామంనికి చెందిన గోడ్డేటి మమత( 32) అనారోగ్య కారణంగా బాధపడుతూ శనివారం ఉదయం తన ఇంట్లో పురుగుల మందు తాగింది. ఇరుగు పొరుగు వాళ్ళు చూసి వెంటనే నల్గొండలోని ఓ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. భర్త సైదులు, ఇద్దరు కూతుళ్లు,ఒక కొడుకు ఉన్నారు. మృత్యురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన ఊరే శ్రీనివాస్ తన ఇంట్లో ప్రభుత్వం పేద ప్రజల కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంకొని నిల్వ ఉంచాడనే పూర్తి సమాచారంతో శనివారం పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై కే రంగారెడ్డి అతని వద్ద నుండి 5 క్వింటాల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. రేషన్ బియ్యం అమ్మిన,కొనుగోలు చేసిన చట్టరీత్యా నేరమని ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.ఆయన వెంట పోలీస్ సిబ్బంది సైదులు,రమేష్, వహీద్,శ్రీనివాస్, యాదయ్య రమేష్ అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | మార్చి 03, 2024 | www.navatelangana.com

## మాజీ ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దుర్గం ప్రభాకర్

**నవతెలంగాణ-చివ్వెంల**

హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ హిమాయత్‌నగర్ నందు తన నివాసంలో మాజీ క్రిస్టియన్ ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర తొలి క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ రాజేశ్వర్‌రావును శనివారం సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పుష్పగుచ్ఛం అందజేశారు.ఆయన వెంట ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మెన్ బీఎస్.రూబేన్ ఉన్నారు.



## ఏషియన్ మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ అనిల్‌కుమార్‌కు సన్మానం

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

28వ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్ 45 ఏండ్ల విభాములో (4) మెడల్స్ సాధించారు. శనివారం ఆయనను జిల్లా యోజన క్రీడల శాఖ అధికారి ధనంజయ ఘనంగా సన్మానించారు. 4x400 మీటర్స్ రిలే విభాగం లో గోల్డ్ మెడల్స్ సాధించగా, (3) కాంస్య పతకాలు, 800 మీటర్లు, 1500 మీటర్లు, 5000 మీటర్లు, పరుగు పందంలో కాంస్యం పతకం సాధించినట్లు తెలిపారు. కాగా గత సంవత్సరం లో కూడా ఆషియన్ మాస్టర్ సౌత్ కొరియా 3000 మీటర్ల విభాగములో గోల్డ్ మెడల్, 800 మీటర్ ల విభాగము లో బ్రాంజ్ మెడల్ సాధించారు.





## పోలియో రహిత సమాజం నిర్మిద్దాం

- డీఎంహెచ్ఓ కోటాచలం

**నవతెలంగాణ-సూర్యాపేట**

పోలియో రహిత సమాజం నిర్మించి భావి తరాలకు పునాది వేద్దామని జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు.ఈనెల మూడు, నాలుగు, ఐదవ తేదీల్లో ప్రభుత్వం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో అవగాహనార్యాలీని ఆయన ప్రారంభి మాట్లాడారు.అప్పుడే పుట్టిన శిశువుల నుండి ఐదేండ్లపు పిల్లలందరికీ రెండు పోలియో చుక్కలు ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలియో రహితసమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.జిల్లావ్యాప్తంగా 95281 మంది 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు 591 పోలియో చుక్కల కేంద్రాల ద్వారా 2364 మంది సిబ్బందిని వినియోగించి ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. మారుమూల ప్రాంతాలలో ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేయుటకు 27 సంచార బృందాలు, బస్టాండ్లు ఇతర రద్దీ ప్రాంతాలలో ప్రత్యేకంగా 11 పోలియో చుక్కల కేంద్రాలు నిరంతరం కొనసాగే విధంగా 8 మందిని ప్రత్యేక సమన్వయ పర్యవేక్షణ అధికారులుగా నియమించి జిల్లావ్యాప్తంగా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పెండ్లం వెంకట రమణ, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్య, వైద్యులు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ శశాంక్, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీపీఎంఓ కృష్ణ, ఏఎస్ఓ మత్స్యగిరి, ఏకస్వామి, రవి,ఉపేందర్ పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం శనివారం జరిగిన ఆంగ్ల పరీక్షల్లో ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 125 మంది విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఆ కళాశాల ఎండి ఇస్మాయిల్ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని చిన్న నారాయణపురం బాలికల గురుకుల కళాశాలలో 138 మంది విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ టి రమ పేర్కొన్నారు. రెండు కేంద్రాల్లో మొత్తం 263 విద్యార్థులకు గాను 257 మంది విద్యార్థులు హాజరయ్యారు.

## పల్స్ పోలియోపై అవగాహనా ర్యాలీ

**నవతెలంగాణ-తిరుమలగిరి**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి ఆధ్వర్యంలో జాతీయ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంపై శనివారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. 0 నుండి 5 సంత్సరాల పిల్లలకు 3 తేదీన బూత్ స్థాయిలో 4, 5 వ తేదీన ఇంటింటికీ వెళ్లి అరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పోలియో చుక్కలు వేస్తారన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, సూపర్‌వైజర్ స్వరూప కుమారి, అరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## గాదె శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను సాధించాలి

- వర్ధంతి సభలో మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

గాద శ్రీనివాస్‌రెడ్డి ఆశయాలను సాధించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.గాదె శ్రీనివాసరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని రామచంద్రపురం గాదె శ్రీనివాస్‌రెడ్డి స్థూపం వద్ద పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ ప్రాంతంలో ఎర్రజెండా నాయకత్వంలో పేదల పక్షాన అనేక పోరాటాలు సాగించాలని గుర్తు చేశారు.పార్టీ నిర్మాణం కోసం కృషి చేశారని చెప్పారు.పేదలకు భూ పంపిణీ చేయాలని అనేక ఉద్యమాలు సాగించి ఎంతో మంది పేదలకు ఇండస్థలాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.నిరంతరం పేద ప్రజల పక్షాన ఉద్యమాలు జరిపి పార్టీ బలోపేతానికి పాటుపడ్డారన్నారు. ఆయన చేసిన ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని కార్యకర్తలు ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు మూడావత్ రవినాయక్, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశరాములు, తిరుపతి రామ్మూర్తి, వినోద్‌నాయక్, గాదెపద్మ, కోటిరెడ్డి, పగిడోజు రామ్మూర్తి, కోడిరెక్కమల్లయ్య, గోవర్దన,వెంకట్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి,రామారావు,పాపానాయక్,భిక్షం,కె.రమేష్, కృష్ణయ్య,నాగేంద్రప్రసాద్, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.




## సంగు రవీందర్ ఆశయాలను కొనసాగిద్దాం

**నవతెలంగాణ-భువనగిరి**

సంగు రవీందర్ ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధలు తెలిపారు. శుక్రవారం రాత్రి స్థానిక సుందరయ్య భవన్‌లో సంగు రవీందర్ 9వర్ధంతిని ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ రాష్ట్రస్థాయిలో పనిచేసి యువతకు ఆదర్శంగా ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను యువతకు చెప్పి ప్రజాసంఘాలను ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయడానికి ప్రయత్నం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కమిటీ కార్యవర్గ సభ్యులు గద్దె నరసింహ, గంధ మల్ల మాతయ్య, వనం రాజు, బందెల ఎల్లయ్య, గీస అంజన్నదెయ్యాల నరసింహ, జనియాలు పాల్గొన్నారు.




## ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శానిటేషన్, పేషంట్ కేర్‌గా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని అకారణంగా విధుల నుండి తొలగించి వారి ఆత్మహత్యాయత్నానికి కారకులైన ఔట్సోర్సింగ్ ఏజెన్సీ నిర్వాహకులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని నల్లగొండ నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి గోలి సైదులు డిమాండ్ చేశారు. ఆత్మహత్యయత్నానికి పాల్పడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను శనివారం పరామర్శించి సంఘటన వివరాలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న వారిని అకారణంగా తొలగించడం దారుణమైన విషయం అన్నారు. జీతాలు సక్రమంగా ఇవ్వకుండా పిఎఫ్, ఈఎస్ఐ నిబంధనల మేరకు చెల్లించకుండా సిబ్బందిని నిర్లక్ష్యం చేస్తున్న ఏజెన్సీని వెంటనే రద్దు చేయాలని,బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బాధితుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు అవుట్సోర్సింగ్ యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధితులను పరామర్శించిన వారిలో తెలగమల్ల యాదగిరి, కొత్తపల్లి అశోక్, తెలగమల్ల మురళి, గండమల్ల శ్రీను, తదితరులు ఉన్నారు.



## సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్**

మండలంలోని కొయ్యలగూడెం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ నూతన అధ్యక్షులు పాలకవర్గ సభ్యులతో శనివారం జిల్లా దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బి.సుమతి ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన అధ్యక్షులుగా కొలను మధుసూదన్ పాలకవర్గ సభ్యులు ధర్మకర్తలుగా సుర్కంటి మోహన్ రెడ్డి,పొట్టబత్తిని హరికృష్ణ,జెల్లా లలిత,ఎర్రగుంట సర్వయ్య,వర్కాల సత్యనారాయణలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం ఎంపిటిసి జెల్లా ఈశ్వరమ్మవెంకటేశం మాజీ సర్పంచులు గుర్రం కొండయ్య,మాచర్ల కృష్ణ చేనేత సహకార సంఘం అధ్యక్షులు గడ్డం జయశంకర్ అఖిలభారత పద్మశాలి సత్రం అధ్యక్షులు వర్కాలసూర్యనారాయణ దేవాలయ మాజీ అధ్యక్షులు గడ్డం యాదగిరి పాల్గొన్నారు.



## మిగిలిన సీట్ల భర్తీకి నేడు ప్రవేశ పరీక్ష

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

ఉమ్మడి నల్లగొండ జిల్లానందలి మహత్మ జ్యోతి భాపూలే గురుకుల పాఠశాలలలో 6, 7, 8వ తరగతులలో మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష కోసం అర్హులైన విద్యార్థుల కు నేడు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతున్నట్లు ఆర్సిఓ షకిన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలలో ఎంపిక చేయబడిన 42 పరీక్ష కేంద్రాలలో అనగా నల్లగొండ జిల్లాలో 24, సూర్యాపేట జిల్లాలో 12, యాదాద్రి జిల్లా నందు 6 పరీక్ష కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.కావున తల్లిదండ్రులు విద్యార్థులను సకాలంలో పరీక్ష కేంద్రం వద్దకు చేర్చాలని ఎటువంటి డిజిటల్ పరికరాలు తీసుకురాకుడదని, విద్యార్థులు హల్టికెట్స్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను మాత్రమే వాడాలని పేర్కొన్నారు.



## పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని ర్యాలీ

**నవతెలంగాణ-శాలిగౌరారం**

పుట్టిన పిల్లల నుంచి 5 ఏండ్ల పిల్లలకు వారికి ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేయించాలని శనివారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల వైద్యాధికారి శిల్ప, వెంకటేశం, రాములమ్మ, సూపర్ వైజర్ మరియా, హెల్త్ అసిస్టెంట్ మోలుగురి భాస్కర్, భాగ్యమ్మ అంజమ్మ పాల్గొన్నారు.

## నేడు మంత్రి కోమటిరెడ్డి పర్యటన

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10 గంటలకు నల్గొండ పట్టణానికి చేరుకుంటారు. అనంతరం జీరో పవర్ చార్జెస్ లబ్ధిదారులతో మాట్లాడతారు. మధ్యాహ్నం ఒంటి గంటలకు తిప్పర్తి మండల కేంద్రంలో మధ్యాహ్నం 3:30 గంటలకు కనగల్లు మండలంలో జీరో పవర్ చార్జెస్ లబ్ధిదారులతో మాట్లాడి సాయంత్రం 5 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళతారు.



## మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రాజేశ్వర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు నాగేశ్వర చారి, పార్థసారధి రెడ్డి, రామారావు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## నేటినుంచి నుంచి పల్స్‌పోలియో ప్రారంభం

**నవతెలంగాణ-పెద్దవూర**

మండలంలో నేటినుంచి 5 వతేదీ వరకు ఫల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం కానున్నది.వరుసగా మూడు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగనున్నాయి.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ సెంటర్లు, గ్రామ పంచాయితీ కార్యాలయాలు, సర్కారీ స్కూళ్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 5 ఏండ్ల లోపు పిల్లలందరికీ డ్రాప్స్ వేయనున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30 లక్షల మందికి పైగా పోలియో డ్రాప్స్ వేయనున్నట్లు అంచనా.నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెదవూర, అనుముల, తిరుమలగిరి సాగర్, నాగార్జున సాగర్‌లో మొత్తం 18,572 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయనున్నారు.పెద్దవూర మండలంలో 64 పోలియోబూత్‌లు ఉండగా అందులో 4,992మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నారు.అందుకు గాను నాలుగురూట్లలో నలుగురు సూపర్‌వైజర్లను ఏర్పాట్లు చేశారు.150 నుంచి 200 వరకు ఒక బూత్‌గా ఏర్పాటు చేసి ప్రతి బూత్‌లో నలుగురు సిబ్బంది పోలియో చుక్కలు వేసేలా వైద్యాధి కారులు ఏర్పాట్లు చేశారు.ఇక ఫిబ్రవరి 29న 1532 మంది జన్మించినట్లు వైద్యారోగ్యశాఖ అధికారులు తెలిపారు. లీప్ ఇయర్ దేన పుట్టినందున ఆయా పిల్లలకు నాలుగేండ్లకోసారి బర్త్ డే రానున్నది.

**మర్రిగూడ :** మండలంలోని ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 0-5 ఏండ్లలోపు గల చిన్నారులకు ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి దీపక్ కానుగుల శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## చెరుకు వెంకన్నకు ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

**చిట్యాలటౌన్:** నేటి పోటీ తత్వంలో ఒక ప్రభుత్వ ఉద్యోగమే సాధించడం కష్టమవుతున్న ఈ రోజుల్లో ఒకేసారి రెండు ప్రభుత్వం ఉద్యోగాలు సాధించి తన ప్రతిభను చాటిన యువకుడి వివరాల్లోకి వెళితే చిట్యాల మండలము ఉరుమడ్ల గ్రామానికి చెందిన చెరుకు వెంకన్న ఇటీవల కాలంలో విడుదల చేసిన గురుకుల నియామక పరీక్షా ఫలితాలలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు జూనియర్ లెక్చరర్,టీజీటీ సాధించడం జరిగింది. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో చెరుకు వెంకన్నకు తల్లిదండ్రులు గ్రామస్తులు పలువురు అభినందనలు తెలియజేశారు. వెంకన్న మాట్లాడుతూ నేను రైతు కుటుంబంలో పుట్టి చదువు పట్ల మక్కువ చూపించడంతో మా తల్లిదండ్రులు నాకు చదువు పైన ఉన్న శ్రద్ధను గుర్తించి వారు కష్టపడుతూ నన్ను పై చదువులు చదివించారు. ఈరోజు గురుకులా ఫలితాలలో ఒకే దఫా రెండు ఉద్యోగాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

## ఎన్జీ కళాశాలలో క్యాంపస్ క్లినింగ్ కార్యక్రమం

**నల్గొండకలెక్టరేట్ :** స్థానిక ఎన్జీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో శనివారం క్యాంపస్ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల పార్కింగ్ పరిసరాలలో, గ్రంథాలయం వెనుక వైపు ఉన్న చెత్తను, కంప చెట్లను తొలగించి కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ మునీర్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ ఈ.యాదగిరి రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కడారి మల్లేష్, లైబ్రేరియన్ డా. దుర్గాప్రసాద్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**

విద్యార్థులు లక్ష్యంతో చదివి అధిక మార్కులు సాధించాలని జెడ్పీ సీఈఓ ఎస్. ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రేరణ తరగతుల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు చదువు పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా తమ లక్ష్యాన్ని ఎంచుకొని చదువుతూ ముందుకు వెళ్లాలని రేపు జరగబోయే ఎస్ఎస్‌సీ పరీక్షలలో భయపడకుండా ధైర్యంతో పరీక్షలు రాసి అధిక మార్కులు సాధించాలన్నారు. ఓటు వేసే విధానంపై, ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునే విధానంపై అవగాహన కల్పించారు.అనంతరం పాఠశాలలో నూతనంగా నిర్మించేటటువంటి తరగతి గదులను వారు తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.భిక్షపతి, ఎంపీడీవో రామిరెడ్డి, వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శ్రీనయ్య , కొర్ర లోక్య నాయక్, శ్రీపతిరావు,నల్ల నర్సింహ, సూర్య జగదీష్, జనార్ధన్ రెడ్డి, సైదా నాయక్, లక్ష్మయ్య, అశోక్‌కుమార్,కలమ్మ,నీరజ,సరస్వతి, ఉమామహేశ్వరి, మంజుల తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మారుతి అమరేందర్‌రెడ్డి ఎన్నిక

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా పట్టణానికి చెందిన ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఇటీవల ప్రొఫెసర్ జి.రామిరెడ్డి దూరవిద్యా కేంద్రం ఉస్మానియా యూనివర్సిటీ ఆడిటోరియం హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తనను ఎన్నుకునట్లు తెలిపారు.ప్రయివేట్ పాఠశాలల సమస్యల పరిష్కరించేందుకు, విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు సాధుల మధుసూదన్,కార్యదర్శి రమేష్, కోశాధికారి రాఘవేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు ముక్కముల రామ్మోహన్, గాదె రవీందర్‌రెడ్డి, కేకేజయరాజన్,శ్రీపతి శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



## పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**నవతెలంగాణ-రామన్నపేట**

ఈనెల 3 నిర్వహించే ఆదివారం పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల లోపున పిల్లలందరినీ సమీపంలోని పల్స్ పోలియో బూత్ కేంద్రాలకు తీసుకువచ్చి రెండు పోలియో చుక్కలను తప్పకుండా వేయించాలన్నారు. మండలంలో 22 పల్స్ పోలియో భూతులను ఏర్పాటు చేశామని, ప్రతి గ్రామంలోని గ్రామ పంచాయతీలో, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ నందు పల్స్ పోలియో బూతులు ఉంటాయన్నారు. మొబైల్ టీం కూడా అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ఈనెల 4, 5 తేదీలలో ఇంటింటి సర్వే చేసి పోలియో చుక్కలను వేయించుకొని పిల్లలకు సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.



## 'అందరికీ మేలు చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే'

**నవతెలంగాణ-రామన్నపేట**

కుల, మత, వర్గ విభేదాలు లేకుండా సబ్బన్న వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి మేలు చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి అన్నారు. మహాలక్ష్మి పథకం కింద 500 కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమల్లోకి తెచ్చిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి శనివారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల వెంకట రాజారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు హామీ ఇచ్చి మేలు చేసింది శూన్యమేనన్నారు. బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి తట్టుకోలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకవరపు మధుబాబు, రామిణి రమేష్, జెల్లా వెంకటేష్, అయ్యాడపు నర్సిరెడ్డి, కూనూరు కృష్ణగౌడ్, గర్దాసు సురేష్, సాల్వేరు లింగం, కోట సుధాకర్, చోల్లేటి పాండురంగా చారి, పెద్దగోని వెంకటేశం, సాల్వేరు ప్రవీణ్, పల్లపు రవి, దండిగా సత్తయ్య, గొలుసుల ప్రసాద్, ఆముద లక్ష్మణ్, రాపోలు ఉపేందర్, బట్టే సంతోష్, బషీర్ దౌలా, ఉదయ్, మోటె నరేష్, భూపతి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.